జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 28 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 112 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ద్వాదశి - 22:25:07 వరకు నక్షత్రంవిశాఖ - 19:16:51 వరకు కరణంబవ - 09:17:01 వరకు, బాలవ - 22:25:07 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధ - 11:38:20 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

**చురకుగా కదులుతున్నాయన్న వాతావరణ శాఖ**

హైదరాబాద్,జూన్ 27 (ప్రజాజ్యోతి): నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి రోజులు గడుస్తున్నా వర్షాలు లేక తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని కబురు అందించింది. రుతుపవనాలు ఆలస్యంగా పుంజుకోవడంతో రాష్ట్రంలో వర్షపాతం కొరత ఏర్పడింది. అయితే తాజాగా రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, దీని

మిగతా1 2లో..

### అజిత్ రెడ్డికి మెట్రో అడిషన్ ఎండిగా అదనపు బాధ్యతలు

**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

హైదరాబాద్,జూన్ 27 (ప్రజాజ్యోతి): సీనియర్ ఐఏఎస్ అధికారి అజిత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొనసాగుతున్న ఆయనను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఇన్వెస్ట్ తెలంగాణ

మిగతా 2లో..

# మరో పేపర్ లీక్ బట్టబయలు

**మహారాష్ట్రలో 24 గంటలముందే టెట్ పేపర్ లీక్**

## నేటి టెట్ పరీక్షను రద్దు చేసిన అధికారులు



ముంబై,జూన్ 27(ప్రజాజ్యోతి): దేశంలో పరీక్ష పేపర్ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా మహారాష్ట్రలో 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' టెట్ పేపర్.. పరీక్షకు 24 గంటల ముందే లీక్ కావడం కలకలం రేపింది. ఆదివారం జరగాల్సిన ఈ పరీక్షను పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మహారాష్ట్ర పరీక్షల మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పరీక్షల ప్రక్రియలో పారదర్శకత, నమ్మకత్వాన్ని కాపాడేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు మండలి స్పష్టం చేసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. థానే రీజియన్ పరిధిలో టెట్ క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్లు శనివారం తెల్లవారుజామున పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన భివండీ పోలీసులు ఒక రహస్య స్థావరంపై దాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు సీల్డ్ టెట్ క్వశ్చన్ పేపర్ ప్యాకెట్‌కు సంబంధించిన పేజీలను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వెంటనే పరీక్షల మండలి అధికారులను పిలిపించి ఆ పేజీలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చి చూశారు. అవి లీక్ అయిన ఒరిజినల్ పేపరేనని తేలడంతో భివండీ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రాలలో రేపు (ఆదివారం) జరగాల్సిన ఈ పరీక్ష కోసం సుమారు 4.28 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుని, కేంద్రాలకు బయలుదేరే సమయానికి పేపర్ లీక్ కారణంగా పరీక్ష వాయిదా పడడంతో లక్షలాది మంది అభ్యర్థులు తీవ్ర నిరాశకు, ఆందోళనకు గురవుతున్నారు.

### సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్27(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లారు. శనివారం సాయంత్రం సీషెల్స్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు.. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులోని జనం మోదీ, మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో తనకు లభించిన ఘన స్వాగతంపై ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. పోస్టులో.. 'అద్భుతమైన సాంస్కృతిక అనుబంధం. సీషెల్స్ ఎయిర్‌పోర్టులో లభించిన

మిగతా 12లో..





# రాష్ట్ర రోడ్లకు ఇక.. మహార్దశ

## హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన

**నల్లగొండ జిల్లా కనగల్‌లో శ్రీకారం**

నల్లగొండ,జూన్27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ. 13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన , అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

మిగతా 2లో..



# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

## గుజరాత్‌లో ట్యాక్సీ సేవలు ప్రారంభించిన అమిత్ షా

గాంధనగర్,జూన్27(ప్రజాజ్యోతి): రెండేళ్లల్లో 500 నగరాలకు ఈ ట్యాక్సీ సేవలు విస్తరిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు. గుజరాత్‌లో తాజాగా భారత్ ట్యాక్సీ సేవలను ఆయన ప్రారంభించారు. కోఆపరేటివ్ మోడల్‌లో డ్రైవర్లే భాగస్వాములుగా ఉండే ఈ యాప్ ప్రారంభ వేడుకల్లో హోం మంత్రి ప్రసంగిస్తూ ట్యాక్సీ సేవలు ప్రస్తుతం నిత్యావసరంగా మారాయని అన్నారు. భారత్ ట్యాక్సీలో ఇలాంటి శ్రమదోపిడీ ఉండదని హోం మంత్రి హామీ ఇచ్చారు. ఒక న్యాయమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో ఈ రంగం గణనీయంగా విస్తరించిందని అన్నారు. ప్రస్తుతం ద్విచక్రవాహనాలు కూడా బైక్ ట్యాక్సీలుగా కుంభమేళా లాంటి భారీ ఈవెంట్స్‌లో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రైవేటు రైడ్ హెయిలింగ్ యాప్స్‌పై కూడా విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ యాప్‌లు ఒక క్రమపద్ధతితో శ్రమదోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రవాణా ఆపరేటర్లను డ్రైవర్లుగా పిలవడం కంటే సారథులని పిలుస్తానని చెప్పారు. ప్రైవేటు ఆపరేటర్లే అధిక శాతం లాభాలు దండుకుని వర్కర్లను వేధించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. వినియోగదారులు, డ్రైవర్లకు ఎలాంటి నష్టం చేకూర్చని వ్యవస్థ ఇదేనని అన్నారు. ఇప్పటికే 7 లక్షల మంది

మిగతా 2లో..

### నేడు పల్స్ పోలియో కార్యక్రమం

**చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు**



హైదరాబాద్,జూన్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి

మిగతా 2లో..

# ప్రపంచాన్ని ఆకర్శిస్తున్న తెలంగాణ రైజింగ్

## నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు

**ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,జూన్ 27 (ప్రజాజ్యోతి): తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడెర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే

మిగతా 2లో..



# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

## బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు

**అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



హైదరాబాద్,జూన్ 27(ప్రజాజ్యోతి): ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న

మిగతా 2లో..

### ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

**విషపు గుళికల పంపిణీని భగ్నం చేసిన పోలీసులు**

ముంబై,జూన్ 27 (ప్రజాజ్యోతి): ముంబై పోలీసులు తాజాగా భారీ కుట్రను భగ్నం చేశారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ప్రజలకు ఎలుకల మందు నింపిన విషపు గుళికలు పంపిణీ చేసేందుకు ప్రయత్నించిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 14,900 విషపు గుళికలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఫయాజ్ ప్రేమ్‌జీగా గుర్తించారు. అతడు పుణెలోని విమాన్ నగర్ ప్రాంతంలో ఉంటున్నాడని చెప్పారు. పెయింట్ షాపు నిర్వహిస్తాడని తెలిపారు. నిందితుడు కొన్ని రోజులుగా ముంబైలోని డోంగ్రీ ప్రాంతంలోని ఒక డార్మిటరీలో ఉంటున్నట్టు పోలీసులు గుర్తించారు. జేజే, బైకుల్లా ప్రాంతాల మీదుగా మొహర్రం ఊరేగింపు వెళుతున్న సమయంలో నిందితుడు అక్కడున్న వారికి విషపు గుళికలను పంచే

మిగతా 2లో..

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు?

## ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి

## తెలంగాణ హక్కలకు భంగంవాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు

## మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

హైదరాబాద్,జూన్ 27(ప్రజాజ్యోతి): ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు

మిగతా 2లో..



# సంపాదకీయం

## ప్రజల్లో ప్రశ్నించే తత్వం చచ్చిపోయిందా?

దృశ్యం సినిమాలో హీరో ఓ వ్యక్తిని చంపి మాయం చేస్తాడు. పోలీస్ అధికారి కొడుకైన అతడి ఆచూకీ కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా పట్టుకోలేక పోతారు. శవాన్నా మాయం చేసినా గుర్తించలేక పోతారు. ఆధారాలు లేకుండా చంపేసి, పోలీస్ స్టేషన్‌లోనే పాతిపెట్టినా కనిపెట్టలేక పోతారు. ఇప్పుడు అచ్చంగా ఇలాంటి కథే ఒకటి విజయవాడలో చోటుచేసుకుంది. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ జరిగి దాదాపు నెలదాటినా ఆచూకీ కనిపెట్టడం లేదు. ఎందుకంటే మాయమైన వ్యక్తిపై రౌడీషీట్ ఉంది. అందులోనూ ఓ సామాన్యుడు. ఘనత వహించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సాధించిన విజయమిది. జగన్ హయాంలోనూ ఓ డాక్టర్‌ను పిచ్చోడిని చేసి చంపారు. పిల్లలు మాయం అయ్యారు. పట్టించుకోలేదు. ఇకపోతే సాయికృష్ణ ఏమయ్యాడో అన్న సందర్భంలోనే తునిలో జ్ఞానేశ్వరి అనే ఓ చిన్నారి కూడా మాయం అయ్యింది. ఇప్పటికీ ఆమె ఆచూకీ కనుక్కోలేక పోయారు. నిజంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రజలు స్పందించడం లేదు. మనుషులు చస్తున్నా, మాయం అవుతున్నా సమాజాం ఎందుకో నిస్తేజంగా మారిపోయింది. హక్కుల గురించి మాట్లాడే నేతల నోళ్లు మూతపడ్డాయి. ఆందోళన చేసేవారు కనిపించడం లేదు. ఎర్రజెండాల వాళ్లకు ఏమయ్యిందో కనిపించడం లేదు. పౌరహక్కుల కోసం అంటూ మాట్లాడే వారు మాయం అయ్యారు. అన్యాయాలు జరుగుతున్నా ప్రజలు ప్రశ్నించే శక్తని కోల్పోయారు. ఈ మధ్యే పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ వారు కూడా ఎక్కడా కిమ్మనడం లేదు. కొందరు ఆ మధ్య హైదరాబాద్ లో తామంతా కాక్రోచ్ అంటూ బయలుదేరారు. విజయవాడలో కస్టోడియల్ డెత్‌కు గురయ్యాడంటూ సిట్ చెప్పినా సాయికృష్ణణ వ్యవహారం గురంచి ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. రాజకీయ లబ్ది కోసం వైకాపా నేతలు మాట్లాడినా అది ప ఎద్దగా ప్రభావం చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో సాయకృష్ణ అనే వ్యక్తి ఇప్పటికీ కనిపించడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న వ్యక్తిని కొట్టి చంపేశారు. చంపితే శవాన్ని ఇవ్వాలి. కానీ శవాన్ని ఇవ్వలేదు. మాయం చేశారు. కాల్చేశారా పాతరేశారా లేక కృష్ణానదిలో ఉన్న మొసళ్లకు ఆహారంగా వేశారా అన్ని తెలియదు. సిట్ మాత్రం కస్టోడియల్ డెత్ అంటూ కోర్టుకు నివేదించింది. అయితే మరి శవం ఏమయ్యిందనేదే ప్రశ్న. వియజవాడలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో, తన కుమారుడు సాయి కృష్ణ చనిపోయాడని ధృవీకరిస్తూ సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ఈ నెల 19న అతని తల్లి విజయలక్ష్మి సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేసింది. పోలీసులు పట్టుకెళ్లినట్లు గుర్తించిన ఆమె సాయి కృష్ణ ఎక్కడున్నాడనే ప్రశ్నలకు తెరదించుతూ అతను చనిపోయడని తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ధృవీకరించినట్టు తెలస్తోంది. సిఐ నాగరాజు తన కుమారుడిని తన కళ్ళెదుటే కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మే నెల మొదటి వారంలో సాయికృష్ణను పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్‌తో కృష్ణలంక, మాచవరం పోలీసు స్టేషన్లో తీసుకొని వచ్చారని.. కృష్ణలంక స్టేషన్‌కు తెచ్చాకా సిఐ నాగరాజు తన కొడుకుని చంపేస్తాం దండ రెడీ చేసుకో అన్నారని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సిఐ నాగరాజు సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచలేదని.. సాయి కృష్ణను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురిచేసి తీవ్రంగా కొట్టారని ఆమె ఆరోపించింది. సిఐ నాగరాజు కొట్టిన దెబ్బలకు సాయి కృష్ణ చనిపోయాడని.. లాకప్ లో సాయి కృష్ణను కొట్టినప్పుడు అరుపులు కేకలు తాను విన్నానని ఆమె చెప్పుకొచ్చింది. తన కొడుకుని తనతో పంపమని అడిగితే.. తనపై సీఐ నాగరాజు గట్టిగా అరిచాడని ఆమె ఆరోపించింది. దీంతో ఏం చేయాలో తోచక తన చెల్లెలు ద్వారా హై కోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ ఫైల్ చేశామని.. సాయి కృష్ణ చనిపోయాడనే విషయం ఇబ్బందవుతుందని తన కుమారుడు శవాన్ని నామరూపాలు లేకుండా తగలబెట్టారని కూడా విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. సాయి కృష్ణను చంపి ఆధారాలు లేకుండా చేసిన సిఐ నాగరాజుపై చర్యలు తీసుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేసింది. విజయలక్ష్మీ ఫిర్యాదు ఆధారంగా సిఐ నాగరాజుపై అక్రమంగా నిర్బంధించడం, ఆధారాలు ధ్వంసం చేయడం,హత్య చేసిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు సాయికృష్ణ కస్టోడియల్ డెత్ చెందాడంటూ కోర్టుకు నివేదించారు. ఈ కేసు ప్రత్యేక విచారణ బృందం అధికారులు, నిందితుడైన సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్టును విజయవాడ రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించారు. చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, పోలీస్ స్టేషన్‌లోనే దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, ఆపై ఆధారాలు దొరకకుండా శవాన్ని తగలబెట్టి మాయం చేయడం వంటి విషయాలను సిట్ నిర్ధారించింది. పోలీసుల థర్డ్ డిగ్రీ వల్లే సాయికృష్ణ చనిపోయాడని, ఆ తరువాత మృతదేహాన్ని సీఐ నాగరాజు వేరే చోటుకు తరలించి దహనం చేశారని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. డిజిటల్ సాక్ష్యాలను సైతం మాయం చేయడంతో పాటు విచారణలోనూ సహకరించలేదని సిట్ కోర్టుకు తెలిపింది. నిజంగా ఇంత జరిగినా సిఎం చంద్రాబు పెద్దగా స్పందించలేదు. సిట్ వేసి మిన్నకున్నారు. ఓ మహిళ హోంమంత్రిగా ఉన్నా ఓ తల్లికి న్యాయం జరగలేదు. సాయికృష్ణ రౌడీషీటర్ అయితే, కేసులు పెట్టి బొక్కలో తోయాలి. కానీ ఉగ్రవాదిని చంపినట్లు చంపేశారు. తగులబెట్టేశారు. ఆధారాలు మాయం చేశారు. ఇంత జరుగుతున్నా, పోరాటాల గడ్డ బెజవాడ కిమ్మనడం లేదు. ఎర్రజెండా పార్టీల నోళ్లు మూతలు పడ్డాయి. దీనిని ఓ కేసుగా పెద్దగా ఎవ్వరూ పరిగణించడం లేదని తేలింది. దీంతో ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నరో కూటమి పెద్దలు చెప్పాలి. ఓ వ్యక్తి కస్టోడియల్ డెత్ ఇప్పుడు సామాన్య వార్తగా మారడం విషాదం.

# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

మొదటిపేజీ తరువాయి..

డ్రైవర్లు ఈ యాప్‌లో భాగస్వాములయ్యారని అన్నారు. సుస్థిర ఆర్థిక భద్రతను సొంతం చేసుకున్నారని అన్నారు. భారత్ ట్యాక్సీలో రేట్లు ఎక్కువగా ఉన్నాయన్న వాదనలను కూడా హోం మంత్రి కొట్టిపారేశారు. ప్రత్యర్థి యాప్‌లు కావాలనే వ్యూహాత్మకంగా తమ ధరలను తగ్గిస్తున్నాయని కూడా హోం మంత్రి ఆరోపించారు. ఈ యాప్‌ను మార్కెట్ నుంచి తప్పించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. 'వాళ్లు ఇలా ఎంతకాలం చేయగలరు? భారత్ ట్యాక్సీ అలసిపోదు, యుద్ధ మైదానాన్ని వీడదు. నిలిచి పోరాడుతుంది. విజయం సాధిస్తుంది' అని అన్నారు. భారత్ ట్యాక్సీ దీర్ఘకాలిక అభివృద్ధికి సారథులు (డ్రైవర్లు), వినియోగదారులే బాధ్యులని అన్నారు. ఇతర కోఆపరేటివ్ సంస్థలు విజయం సాధించిన వైనాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.



# రాష్ట్ర రోడ్లకు ఇక.. మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న తెలంగాణ రైజింగ్

మొదటిపేజీ తరువాయి..

ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు?

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్‌డీఎస్‌కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు. పాలమూరు పేరిట సమ్మక్క సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చెయ్యడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.



# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

మొదటిపేజీ తరువాయి..

అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం (÷సజీలి ఆనీఇ-బీపనిబి) మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ ప్రక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి..

తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.



## పుంజుకుంటున్న నైరుతి రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా రానున్న ఏడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని స్పష్టంచేసింది. వాతావరణ కేంద్రం తాజా అంచనాల ప్రకారం.. ఇవాళ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీచేశారు. వీటితోపాటు హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షసూచన నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణకు 'ఆరెంజ్ అలర్ట్' జారీచేసింది. జూలై 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొన్నది. ఉత్తర, మధ్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మాత్రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే నమోదయ్యే సూచనలు ఉన్నాయని వివరించింది. ఇక రాజధాని హైదరాబాద్‌లోనూ వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండటంతో ఉక్కపోత నుంచి నగరవాసులకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం తర్వాత తేలికపాటి జల్లులతో ప్రారంభమై, సాయంత్రం 6 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రి వేళ నగరంలో భారీ వర్షం కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

## అజిత్ రెడ్డికి మెట్రో అడిషన్ ఎండిగా అదనపు బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి..

సీఈఓగా తన బాధ్యతలను కొనసాగిస్తూనే హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీగా కూడా అజిత్ రెడ్డి విధులు నిర్వర్తించనున్నారు. అజిత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. బదిలీ అనంతరం తాజాగా ఆయనకు హైదరాబాద్ మెట్రో రైల్‌లో కీలక అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా.. ప్రస్తుతం హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సర్ఫరాజ్ అహ్మద్ కొనసాతున్నారు. మెట్రో రైల్ ప్రాజెక్టుల నిర్వహణ, విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు పరిపాలనా వ్యవహారాల్లో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకం దోహదపడుతోందని ప్రభుత్వం భావిస్తోంది.



# ముంబైలో భారీ ఉగ్రకుట్ర భగ్నం

మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నం చేసే సమయంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 వేల గుళికలను రెడీ చేసేందుకు ఫయాజ్ ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. 2019-25 మధ్య కాలంలో అతడు పలుమార్లు ఇరాన్, ఇరాక్‌లను సందర్శించినట్టు కూడా పోలీసుల దర్యాప్తులో బయటపడింది. గతేడాదే అతడు ఏకంగా 19 సార్లు ఇరాన్, ఇరాక్‌లకు వెళ్లివచ్చాడు. ఈ పర్యటనల వెనక అతడి ఉద్దేశం ఏమిటో, దీని వెనుక మరేదైనా పెద్ద నెట్‌వర్క్ ఉండవచ్చనే అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఫయాజ్ సోదరి ప్రస్తుతం ఇరాన్‌లో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తోంది. అతడి తల్లి కూడా ఇరాన్‌లోనే ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఫయాజ్ డైవర్సీ అని కూడా చెప్పారు. అతడి మొబైల్ ఫోన్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలపై వారు దృష్టిసారించారు.

**దస్తావేజులు పోయినవి**

మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలం, ఉయ్యాలవాడ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని చంపల తండా గ్రామ నివాసి ధరావత్ సురేష్ చెందిన ఇంటి అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు (డాక్యుమెంట్ నెం. 6823/2021) ఇటీవల గొల్లచర్ల గ్రామంలోని జిరాక్స్ కేంద్రం నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గల్లంతయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయబడింది. సదరు ఆస్తి ప్రస్తుతం ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో హోమ్ లోన్ కింద తనఖాలో ఉంది. కావున, పై ఆస్తి లేదా దానికి సంబంధించిన అసలు పత్రాలపై ఎవరికైనా హక్కులు, క్లెయిమ్లు, తాకట్టులు లేదా ఇతర చట్టపరమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోపు తగిన ఆధారాలతో క్రింద పేర్కొన్న న్యాయవాదిని సంప్రదించగలరు. నిర్ణీత గడువు అనంతరం అందే ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించబడవు. అలాగే, గల్లంతైన ఈ అసలు పత్రాలు ఎవరికైనా లభించినట్లయితే వెంటనే క్రింద పేర్కొన్న ఫోన్ నంబర్‌కు సమాచారం అందించి అప్పగించి సహకరించగలరు.

ప్రకటనదారు:
**తేజావత్ శంకర్,** అడ్వకేట్
మహబూబాబాద్. సెల్: **9866445506**

## సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం వినతిపత్రం



**సోనాల, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సోనాల నూతన మండలంగా ఏర్పడడం జరిగిందని, పూర్తిగా గిరిజన ఆదివాసి గ్రామాలు ఉన్నాయని, ప్రైవేట్ విద్య భారమవడంతో, విద్య కు దూరమవుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో ఒకే ఒక జిల్లా పరిషత్ పాఠశాల ఉండడం వల్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించడం జరిగింది. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, సోనాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ , బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న జుంగల భోజన్న, సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, భీంరావు పాటిల్ పాల్గొన్నారు.

## రెండు చుక్కల మందు భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యానికి ముందడుగు

**– నేడు పల్స్ పోలియో కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి**




**ఖానాపూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా జరిగే జాతీయ పల్స్ పోలియో ఆదివారం 28 నేడు జరిగే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు కోరుతున్నాయి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నేడు ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి గ్రామ పట్టణాల్లో విరివిరిగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల్లో పిల్ల తల్లులు జీరో వయసు నుండి ఐదు సంవత్సరంలోపు చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలన్నారు ప్రతి చిన్నారులకు రెండు చుక్కల మందు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాట పోలియో రహిత భవిష్యత్తు కోసం అందరూ కలిసి అడుగు లేయాలని సందర్భంగా కోరుతున్నారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్ ముధోల్ నియోజకవర్గంలోని బస్టాండ్ ప్రాంగణాల్లో గ్రామపంచాయతీలో అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక పాఠశాలల్లో ఎంత వీలైతే అంతగా అన్నిచోట్ల సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్ర, జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్స్ అంగన్వాడి లచే ఈ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు చిన్నారులకు భవిష్యత్తులో పోలియో రాకుండా అంగవైకల్యం కలగకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇప్పించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని సంబంధిత అధికారులు ప్రకటనలో కోరుతున్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం 'పీర్ల పండుగ'



**నేరడిగొండ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** మొహర్రం పండుగ కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ అని, ఇది భారతదేశం లోని మత సామరస్యానికి సజీవ ప్రతీక అని కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడి గొండ మండలం కుమారి గ్రామంలోని ప్రసిద్ధ 'హస్సేన్ హుసేన్' దేవస్థానాన్ని మొహర్రం పండుగ సందర్భంగా గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ... ఈ ఏడాది వానలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, జిల్లా ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామంలో మొహర్రం వేడుకలను ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో నిర్వహిస్తున్న హస్సేన్ హుస్సేన్ ఆలయ కమిటీ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో జీఎం రాజీవ్ కుమార్‌కు ఘన సన్మానం



**మందమర్రి, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** త్వరలో పదవీ విరమణ చేయనున్న సింగరేణి కార్పొరేట్ కార్యాలయ జీఎం (విజిలెన్స్) పి. రాజీవ్ కుమార్‌ను శనివారం మందమర్రి ఏరియాలో ఘనంగా సన్మానించారు.ఆయన మందమర్రి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా ఉన్నతాధికారులు పాల్గొని, పి.రాజీవ్ కుమార్ సింగరేణిలో సుదీర్ఘకాలం అందించిన సేవలను కొనియాడారు. సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏరియా ఈఅండ్ఎం బాలాజీ భగవతి జా,డీజీఎం (ఐఈడీ) కె. కిరణ్ కుమార్, డీవైజీఎం (ఏఎస్‌వో) వి. మురళి, డీజీఎం (సర్వే) భుఖ్య దేశాయ్, డీజీఎం (సివిల్) షేక్ మదీనా భాష, ఫారెస్ట్ అధికారి నవీన్, క్వాలిటీ అధికారి ప్రదీప్, డీజీఎం (పర్సనల్) విజయ్ సందీప్, ఎస్. రాజ్‌కుమార్, మేనేజ్‌మెంట్ ట్రైనీ (అకౌంట్స్) తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జెడ్పీఎస్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 27, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ (ముల్కల్ల)లో ఉన్న జెడ్పీఎస్ఎస్ పాఠశాలను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులు,

ఉపాధ్యాయులు పాఠశాలలో మంచినీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారికి ఫోన్ చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా ప్రతి తరగతి గదిలో విద్యార్థులకు అవసరమైన కూర్చీలు, బెంచీలు మరియు ఇతర మౌలిక సదుపాయాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన అన్ని సదుపాయాలను మూడు నెలల్లోపు ఏర్పాటు చేస్తామని ఉపాధ్యాయులు,

విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మంచిర్యాల నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

– స్వయంగా పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

– ఎస్ఐఆర్ ప్రక్రియపై మరింత అవగాహన అవసరం.. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంపై చర్చ

– ఇంటింటి సర్వే కొనసాగింపు.. ప్రతి ఓటరుకు చేరాల్సిన సమాచారంపై విశ్లేషకుల సూచన




**మంచిర్యాల, 27, జూన్ (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంచిర్యాల నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం కొనసాగుతోంది. ఈనెల (జూన్ 25) నుంచి ప్రారంభం అయిన ఈ ప్రక్రియ జూలై 24 వరకు కోసాగుతుంది. ఈ సమయంలో బి . ఎల్ ఓ లు ఇంటింటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి పనుల కోసం ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తూ వాటిని ఎలా నింపాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎస్ఐఆర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల వివరాలను సరిచేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, అర్హత ఉన్నవారి వివరాలను నవీకరించడం, అర్హత లేని లేదా తొలగించాల్సిన పేర్లను సవరించడం వంటి ప్రక్రియలను ఈ కార్యక్రమం ద్వారా చేపడుతున్నారు. ఓటర్ల వివరాలు సరైన విధంగా నమోదు కావడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన వ్యక్తికి ఓటు హక్కు అందేలా చూడడం దీని ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం స్వయంగా పాల్గొని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఓటు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు. అప్రమత్తంగా లేకపోతే అర్హత ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉంటుంది. ప్రతి ఇంటికి వచ్చే ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నింపి సమర్పించాలి" అని సూచించారు. అలాగే "బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగినట్లుగా తెలంగాణలో ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా కాపాడుతుంది" అని అన్నారు.

**ఎస్ఐఆర్ ఫారం (ఎన్యూమరేషన్ ఫారం) నింపేటప్పుడు కొన్ని ముఖ్యమైన వివరాలు .....:** ఎస్ఐఆర్ ఫారం (ఎన్యూమరేషన్ ఫారం) నింపేటప్పుడు కొన్ని ముఖ్యమైన వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. వాటిలో ఓటరు పూర్తి పేరు (ఆధార్ లేదా ఓటర్ కార్డులో ఉన్న విధంగా), తండ్రి/భర్త/తల్లి పేరు, లింగం, పుట్టిన తేదీ లేదా వయస్సు, మొబైల్ నంబర్ వంటి వ్యక్తిగత వివరాలు ఉంటాయి. అదేవిధంగా ఈపీఐసీ (ఓటర్ ఐడి) నంబర్, పాత ఓటర్ కార్డు నంబర్ ఉంటే వాటి వివరాలు నమోదు చేయాలి. చిరునామా వివరాల్లో ఇంటి నంబర్, గ్రామం లేదా కాలనీ, మండలం లేదా మున్సిపాలిటీ, జిల్లా, పిన్ కోడ్ వంటి వివరాలు నమోదు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల్లో కుటుంబ సభ్యుల పేర్లు, వారితో సంబంధం, ఇంట్లో ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. అవసరమైతే బీఎల్‌వోలు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, నీటి బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్ వంటి పత్రాలను అడిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఫారం నింపేటప్పుడు పేరు స్పెల్లింగ్ పూర్తిగా సరిగా నమోదు చేయాలని, చిరునామా వివరాలు పూర్తి స్థాయిలో ఇవ్వాలని, మొబైల్ నంబర్ సరిగా నమోదు చేయాలని, ఎటువంటి ఖాళీలు వదిలేయకుండా అన్ని వివరాలు నమోదు చేయాలని, సంతకం తప్పనిసరిగా చేయాలని సూచిస్తున్నారు. నింపిన ఫారాన్ని బీఎల్‌వోకు నేరుగా అందించవచ్చని, అలాగే ఎన్నికల పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. ఫారం సమర్పించిన తర్వాత బీఎల్‌వో ఇచ్చే రసీదు లేదా అంగీకార పత్రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొంటున్నారు. అయితే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో బీఎల్‌వోలు అందజేస్తున్న ఫారాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా కనిపించడం లేదని ఓటర్ల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది కార్పొరేటర్లు చురుకుగా పాల్గొంటుండగా, మరికొంతమంది ఇప్పటివరకు పెద్దగా స్పందించలేదనే చర్చ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసుకొని ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి ఫారాల నింపే విధానంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తే కార్యక్రమం పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని చేరుకోగలదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియ ఎందుకు చేపడుతున్నారు, దాని అవసరం ఏమిటి, ఓటర్లకు కలిగే ప్రయోజనాలు ఏమిటి వంటి అంశాలపై మరింత విస్తృత ప్రచారం నిర్వహిస్తే ప్రజల్లో పూర్తి అవగాహన ఏర్పడి అనుకున్న లక్ష్యంతో పాటు విధించిన గడువు లోగా ఈ కార్యక్రమం మరింత విజయవంతమవుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో వర్క్షాప్ కీలక పాత్ర పోషించాలి





– శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం.మునిగంటి శ్రీనివాస్

– శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్‌లో 12 టన్నుల క్రేన్ ప్రారంభం

**మంచిర్యాల, 27, జూన్ (ప్రజాజ్యోతి) :** ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత పెంపులో వర్క్ షాప్ ప్ కీలక పాత్ర పోషించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. భూగర్భ, ఉపరితల గనులకు అవసరమైన యంత్రాల నిర్వహణ, మరమ్మత్తులు సకాలంలో పూర్తి చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్ లో నూతనంగా శనివారం అందుబాటులోకి తీసుకొచ్చిన 12 టన్నుల క్రేన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంను నిర్వహించి , రిబ్బన్ కట్ చేసి క్రేన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధిత గనులకు అవసరమైన యంత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నూతనంగా ప్రారంభించిన 12 టన్నుల క్రేన్‌తో పాటు ఇతర భారీ వాహనాలు, యంత్రాలను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. యంత్రాల పనిగంటలు పెంచి సంస్థ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (వర్క్షాప్) కృష్ణారెడ్డి, డీవై సీఎంఓ రమేష్ బాబు, పిట్ సెక్రటరీ సదానందం, సంక్షేమ అధికారి రమేష్ నాయక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణికి రావలసిన 56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి





– 12వ వేతన కమిటీ (జేబీసీసీఐ–12) ఏర్పాటుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలి

– సంస్థ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

– సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్–బీఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి.మాధవ నాయక్

**మంచిర్యాల, 27, జూన్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో మరియు జెన్‌కోలు సింగరేణికి చెల్లించాల్సిన సుమారు 56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్––బీఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు . అలాగే 12వ వేతన కమిటీ (జేబీసీసీఐ––12) ఏర్పాటుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని, సంస్థ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు . కొత్తగూడెం ఏరియాలోని వి.కె. వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్––బీఎంఎస్) ఆధ్వర్యంలో ఏరియా సెక్రటరీ కాసర్ల మోహన్ అధ్యక్షతన కార్మికుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి మరియు నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి రావాల్సిన భారీ బకాయిల ప్రభావం సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా పడే అవకాశం ఉందని అన్నారు. ఈ బకాయిల కారణంగా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలు, ఆధునికీకరణ కార్యక్రమాలు మరియు కార్మికుల భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. గనుల్లో వినియోగిస్తున్న యంత్రాలు, పరికరాల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల కొనుగోలు వంటి కీలక కార్యక్రమాలు నిధుల కొరతతో ప్రభావితమవుతున్నాయని తెలిపారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికుల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు యాజమాన్యం వెంటనే సంస్థ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చాలా కాలంగా నిలిపివేయబడిన కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. గుర్తింపు పొందిన సంఘాల నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. మెడికల్ బోర్డు నిర్వహణ నిలిచిపోవడం కార్మికుల సంక్షేమానికి పెద్ద దెబ్బగా మారిందన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చడం సరికాదన్నారు. కొత్త ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని భ్రమలు కల్పిస్తూ, సింగరేణి నిధులతో సమావేశాలు నిర్వహించడం సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నదని విమర్శించారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 12వ వేతన కమిటీ (జేబీసీసీఐ––12) ఏర్పాటుకు ఏబీకేఎంఎస్––బీఎంఎస్ దేశవ్యాప్తంగా కార్మికులను చైతన్యపరుస్తూ వివిధ ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కోల్ ఇండియా మరియు సింగరేణి యాజమాన్యాలు వెంటనే బొగ్గు మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపించి జేబీసీసీఐ––12 ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. గత 11వ వేతన సవరణలో కార్మికులకు 19 శాతం ం 1 శాతం కలిపి మొత్తం 20 శాతం కనీస వేతన పెరుగుదల సాధించడంలో బీఎంఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం మరియు ఉద్యోగ భద్రతే తమ సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, జి.వి. కృష్ణారెడ్డి, బి. రామ్‌సింగ్, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, కోటేశ్వరరావు, అలీ ప్రకాష్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రఘు, సురేష్ తదితర నాయకులు మరియు వి.కె. వర్క్‌షాప్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సింగ్ టు అర్హులైన అభ్యర్థులకు దరఖాస్తుకు ఆహ్వానం



**సోన్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్ ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో నర్సింగ్ టు బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ కి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, కళాశాల ప్రత్యేక అధికారి టి.లతా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. నర్సింగ్ టు బోధించుటకు బి.ఎస్సి నర్సింగ్ మరియు యం. ఎస్సీ నర్సింగ్ అర్హులైన మహిళ అభ్యర్థులు 29/06/2026 సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన జిల్లా షీ టీం

అభినందించిన నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**ఖానాపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ పోలీస్ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి మొదటి స్థానం సాధించిన నిర్మల్ జిల్లా షీ టీమ్ సభ్యులను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, శనివారం జిల్లా భరోసా కేంద్రాన్ని సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం, ఫిర్యాదులపై తక్షణ స్పందనతో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే రాష్ట్ర స్థాయిలో ఈ ఘనత సాధించారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా పనిచేసి జిల్లా పోలీసులకు మరిన్ని విజయాలు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించడం జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొంటూ, షీ టీమ్ ఇన్ చార్జ్ ఎస్ఐ ఎం.నర్సయ్యతో పాటు షీ టీమ్ సభ్యుల సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారుల సమావేశానికి నేడు హాజరుకానున్న ఎమ్మెల్సీ కోదండరాం



**ఖానాపూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే ఉద్యమకారుల సమావేశానికి హాజరుకానునట్లు టిజెఎస్ జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు ఒక ప్రకటనలో తెలిపారు 28 ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్మల్ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ సంఘ భవనంలో ఉద్యమకారుల ముఖ్య సమావేశం ఉందని తెలిపారు ఈ సమావేశానికి ఉద్యమకారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులందరూ కలిసి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉద్యమంలో పాల్గొన్న అనుభవాలను ఉద్యమ నేత ఎమ్మెల్సీ కోదండరాంతో పంచుకొని దరఖాస్తు చేసుకోవాలని కడపత్రి తిలక్ రావు కోరుతున్నారు.

## కమిటీల పేరుతో కాలయాపనపై కన్నీరా చేసిన కలం కార్మికులు

అక్రిడేషన్ల పంపిణీ ఆలస్యంపై స్థానిక పాత్రికేయుల అసంతృప్తి




**కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) జూన్ 27 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లా కేంద్రంలోని స్థానిక పాత్రికేయులకు ప్రభుత్వం అందించే అక్రి డేషన్ కార్డుల పంపిణీ కొందరికి ఆలస్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన స్థానిక సీనియర్ పాత్రికేయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన పత్రిక పాత్రికేయులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రభుత్వ ఫలాలను కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని అర్హత కలిగిన పాత్రికేయులకు వెంటనే ప్రభుత్వ ఫలాలు అందించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది కొందరికి ఇస్తూ నిజం నిర్భయంగా రాసే పాత్రికేయులకు ఆలస్యం చేయడం అవమానకరం తక్షణమే పంపిణీ చేసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి అవినీతిని వెలికి తీసే అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ప్రతి ఓటరికి ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారం అందించాలి

- ఇంటింటికీ వెళ్లి ఫారాలు నింపే విధానాన్ని వివరించాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూన్ 27 (ప్రజాజ్యోతి): జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమయపాలనతో నిర్వహించి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్వో) లావణ్య కలెక్టర్‌కు ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫారాన్ని పరిశీలించి, ఓటర్లు ఫారాన్ని పూర్తిగా, స్పష్టంగా నింపేలా బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, సంబంధిత పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా ఫారాలను సమర్పించేలా ఓటర్లకు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఓటరికి ఫారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాల పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

వనపర్తి, జూన్ 27 (ప్రజాజ్యోతి): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం తన ఛాంబర్‌లో జిల్లా పరిధిలోని మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మున్సిపల్



కమిషనర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు దోమల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ఎఫ్‌బీఎస్ (నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్) అమలుపై సమీక్ష నిర్వహిస్తూ, మున్సిపాలిటీల పరిధిలో మరణించిన వారి వివరాలను సేకరించి, అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధికి రూ.45 కోట్లు

వనపర్తి, జూన్ 27 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాల అభివృద్ధికి పెద్దపీట పడిందని, వనపర్తి నియోజకవర్గంలోని తండాల అభివృద్ధికి గత రెండున్నర సంవత్సరాల్లో రూ.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని ప్రతి తండాలో సేవాలాల్ ఆలయ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్లకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఆశీర్వాద స్వర్ణోత్సవ బస్సు యాత్ర శనివారం



వనపర్తికి చేరుకోగా, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మెట్టుపల్లి నుంచి మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం ఇందిరాగాంధీ పార్కులో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ చౌరస్తాలో జరిగిన సభలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్ర నాయక్, బాలు నాయక్, రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, రాములు నాయక్ తదితరులు మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను గిరిజనులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కద్దు ఖీర్ తిని అస్వస్థతకు గురైన 41 మంది

మహబూబ్‌నగర్, జూన్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): మహబూబ్‌నగర్ పట్టణంలోని న్యూ మోతి నగర్‌లో ఈ నెల 25న జరిగిన వివాహ వేడుకలో తయారు చేసిన "కద్దు ఖీర్"ను మరుసటి రోజు (జూన్ 26) మధ్యాహ్నం అనంతరం తినడంతో 41 మంది అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పితో పాటు వాంతులు కావడంతో వారిని శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అస్వస్థతకు గురైన వారిలో 26 మంది చిన్నారులు, ఒక గర్భిణీ ఉన్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. శనివారం ఉదయం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు, డిప్యూటీ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డీవైడీఎంహెచ్‌వో) డా. శశికాంత్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. బాధితులందరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని అధికారులు తెలిపారు. పూర్తిగా కోలుకున్న అనంతరం వారిని డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంది.



# జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో జరిగే భూ పోరాటాన్ని జయప్రదం చేయండి

గావినోళ్ల శ్రీనివాస్, ఎదురుగట్ల సంపత్ గౌడ్

నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి) టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్క గారి ఆధ్వర్యంలో జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో నిర్వహించనున్న భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూ పోరాట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం నుంచి తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, కళాకారులు, జర్నలిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జ్ గావినోళ్ల శ్రీనివాస్, భూ పోరాట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గావినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు నెరవేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో 250 చదరపు గజాల స్థలాన్ని ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని కోరారు. జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో జరిగే భూ పోరాట కార్యక్రమానికి నారాయణపేట జిల్లా ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, తెలంగాణలో నిర్లక్ష్యానికి గురైన కళాకారులు, ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన జర్నలిస్టులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు హైదరాబాద్ నడిబొడ్డున ఉప్పల్ బగాయత్‌లో 250 చదరపు గజాల స్థలాన్ని తక్షణమే ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ కమిటీ పేరుతో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కమిటీలో చేర్చడం సరైంది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జేపీ శ్యామ్ ప్రసాద్, శ్యామ్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి కోశాధికారి వేముగంటి సురేష్, దామర్‌గిద్ద మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, పల్లెబండ నర్సిములు, భీంశాప్ప, మహేష్, నర్సప్ప (విట్లపూర్) తదితరులు పాల్గొన్నారు.

# మద్దెలబీడ్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు.

సేంద్రీయ సాగుపై రైతులకు అవగాహన.

రసీదు ఉంటేనే రైతుకు రక్షణ - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. లక్ష్మీపతి గౌడ్

నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మద్దెలబీడ్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరై గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతు చట్టాలు, ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, భూసార పరీక్షలు చేయించుకోవడం, పంటల బీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని, ఇది మన ఆరోగ్యానికి, భూసారానికి ఎంతో మేలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలపై మరియు 1098 ట్రోల్ ఫ్రీ నెంబర్ పట్ల అవగాహన కలిపించారు. ఉచిత న్యాయ సహాయం కోసం పేద ప్రజలు 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని ఆయన గుర్తు చేశారు. ఈ సదస్సులో పంచాయతీ కార్యదర్శి శివా నంద్, సర్పంచ్ తిరుమలమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మి , కానిస్టేబుల్ కే. ఫాల్గుణ గౌడ్, భగవంతు, బాలప్ప, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.





# అమరగిరి గ్రామానికి రోడ్డు పనులు ఎప్పుడు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్.

కొల్లాపూర్ జూన్ 27 ప్రజా జ్యోతి అమరగిరి గ్రామం పై మరి ఇంత సమితి తల్లి ప్రేమ ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎస్ఎండి ఫయాజ్ అమరగిరికి వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని కోరుతూ సిపిఐ రాస్తారోకో ప్రదర్శన ధర్నా కొల్లాపూర్ మండలంలోని అమరగిరి గ్రామం పై దాని అభివృద్ధి పై ప్రభుత్వానికి ఎందుకింత సమితి తల్లి ప్రేమ అని సిపిఐ నాగర్కర్నూల్ జిల్లా కార్యదర్శి విమర్శించారు. శనివారం రోజు





సిపిఐ ఆధ్వర్యంలో అభివృద్ధికి నోచుకోని అమరగిరి గ్రామానికి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకో అనంతరం ప్రదర్శనగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఆర్డిఓ గారికి సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రసంగిస్తూ, 2025 ఫిబ్రవరి 8వ తేదీన పంచాయతీరాజు ఎం ఆర్ ఆర్ నిధులనుండి కొల్లాపూర్ పట్టణం నుండి అమరగిరి వరకు బీటి రోడ్డు నిర్మాణానికి అక్షరాల మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు తదితర ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి శిలాఫలక కానీ ఏర్పాటు చేసి శంకుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు కానీ 17 నెలలు గడిచిపోయిన నేటికీ రోడ్డు పనులు ప్రారంభించకపోగా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి సంవత్సరాల క్రితం అరకొరగా వేసిన రోడ్లన్నీ పాడైపోయి అనేక వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి ఆర్టీసీ వాళ్ళు బస్సులు నడపక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అడవి ప్రాంతం కావడం ద్వారా పాములు తేళ్లు కాటులో గురైనప్పుడు అనారోగ్యాలకు సమస్య వచ్చినప్పుడు పట్టణానికి చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలామంది మృత్యువాత పడడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఫయాజ్ ఆవేదన వ్యక్తం చేశారు ఇంత దారుణమైన పరిస్థితులు ఒకపక్క గ్రామస్తులను పీడిస్తూ ఉంటే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిమ్మకు నేనెత్తినట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఒకపక్క ఇతర గ్రామాలకు కోట్లాది రూపాయలు అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నారు కానీ అమరగిరికి వచ్చిన డబ్బులను కూడా ఖర్చు చేసి కనీస రోడ్డు సౌకర్యం కూడా కల్పించకపోవడం అనేది ఈ గ్రామం పట్ల ప్రభుత్వ యంత్రాంగానికి ఉన్న నేరపూరిత నిర్లక్ష్యత కు నిదర్శనంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పచ్చటి నల్లమల్ల అడవి వేల సంవత్సరాలుగా సజీవంగా పారుతున్న కృష్ణానది ఒడ్డున వెలసిన అమరగిరి గ్రామం ప్రకృతి అందాలకు అడవి సోయగాలకు పుట్టినిల్లు కాస్త అంతా ప్రభుత్వం యంత్రాంగం చిత్తశుద్ధి చూస్తే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా పర్యాటక కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది ఈ ప్రాంతం గ్రామం ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారు ప్రత్యేక చెరువు తీసుకొని రోడ్డు పనులు ప్రారంభమై పూర్తి ఎలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు ఫారెస్ట్ అధికారుల నెపంతో ఆపడం సరికాదని ఆయన విజ్ఞప్తి చేశారు కేవలం కోసమే మూడు కోట్లు కేటాయించారని శంకుస్థాపన శిలపై స్పష్టంగా రాసిందని అట్లాంటప్పుడు కొత్తగా ఫారెస్ట్ అధికారుల అనుమతి అవసరం లేదని ఆయన గుర్తు చేశారు తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు ఆందోళన తీవ్ర రూపం దాల్చిన క్రమంలో స్థానిక ఎస్సై వారి సిబ్బందితో విచ్చేసి ఆందోళన విరమింప చేయించారు

అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఆర్డిఓ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో. సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరా సిపిఐ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ అమరగిరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ గ్రామ పెద్ద నారాయణ శివ కృష్ణ సిపిఐ నాయకులు చందు చాపల శేఖర్ కృష్ణయ్య శంకరయ్య మదిలేడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- పల్స్- పోలియోపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూన్ 27 (ప్రజాజ్యోతి): జూన్ 28 ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు శనివారం నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో పోలియో వ్యాధి నిర్మూలన అయినప్పటికీ పొరుగు దేశాల నుంచి వచ్చే వలసల కారణంగా మళ్లీ వ్యాప్తి చెందే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా




చర్యగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో గుర్తించిన 46,150 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 343 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 1,300 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని విధుల్లో నియమించినట్లు తెలిపారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు అందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలి:అదనపు కలెక్టర్ మధు మోహన్

గద్వాల శనివారం జూన్27(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)మధు మోహన్ అధికారులను ఆదేశించారు.కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శనివారం గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 22,23 వార్డుల్లో బీఎల్ఓలు చేపట్టిన ఇంటింటి సర్వేను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా అందజేయాలని బీఎల్ఓలకు సూచించారు.ఫారాలను ఎలా పూరించాలో ఓటర్లకు స్పష్టంగా వివరించడంతో పాటు,వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని తెలిపారు.పంపిణీ చేసిన ఫారాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు,ప్రతిరోజూ జరిగిన పురోగతిని అదే రోజు సంబంధిత యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే సందర్భంగా బీఎల్ఓలతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)కూడా యూనిఫామ్,గుర్తింపు కార్డులు ధరించి విధులు నిర్వహించాలని సూచించారు.2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని తప్పులు లేని సమగ్ర ఓటరు






జాబితా రూపొందించడమే ఎస్ఐఆర్ కార్యక్రమం లక్ష్యమని ఆయన తెలిపారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారిని ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, మరణించిన వారి పేర్ల తొలగింపు, ద్వంద్వ నమోదులు,ఇతర సవరణల కోసం ఫారం-7 వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రతి ఇంటిని చేరుకుని ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేసి ప్రతి ఓటరు ఈ కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా అదనపు కలెక్టర్ స్వయంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు.ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు,బీఎల్ఓలు,బీఎల్ఏలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - జిల్లా ప్రజలకు డీఎంహెచ్ఓ పిలుపు

ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు - పోలియో రహిత సమాజ నిర్మాణానికి మనందరి బాధ్యత

నారాయణపేట ప్రతినిధి జూన్ 27 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లాలో 28 జూన్ (ఆదివారం) నిర్వహిస్తున్న పల్స్ పోలియో జాతీయ టీకా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డా. కె. జయచంద్ర మోహన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి గతంలో పోలియో చుక్కలు వేసినా కూడా, తప్పనిసరిగా ఈ రోజు నిర్వహిస్తున్న పల్స్ పోలియో బూత్‌లకు తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలోని



ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర ముఖ్య ప్రాంతాలలో ప్రత్యేక పోలియో బూత్‌లు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. నారాయణపేట జిల్లాలో 0-5 సంవత్సరాల పిల్లలు మొత్తం 53667 ఉన్నారు, 72,000 డోసుల వ్యాక్సిన్ మన జిల్లాకు రావడం జరిగింది. 40 రూట్లు 12 మొబైల్ టీం లు 5 ట్రాన్సిట్ పాయింట్స్ మొత్తం 447 బూతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 1880 ఆరోగ్య సిబ్బంది పాల్గొంటున్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అత్యంత అవసరమని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్ఓ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనలో అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్‌పర్తి, జూన్ 27(ప్రజాజ్యోతి) :** అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదై ఉండేలా, అక్రమ నమోదులు తొలగించే లక్ష్యంతో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు శనివారం ప్రత్యక్షంగా పరిశీలించారు. భీమారం 55వ విభాగం, హసన్‌పర్తి 66వ విభాగాల్లో ఇంటింటికీ తిరుగుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులకు, పార్టీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటింటికీ వచ్చే గణన పత్రాన్ని తప్పనిసరిగా పూర్తిగా నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లుగా తెలంగాణలో అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 55వ విభాగం సీనియర్ నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్, 56వ విభాగం అధ్యక్షుడు కొంకా హరిబాబు, పార్టీ ప్రతినిధి రాకేష్, క్షేత్రస్థాయి అధికారి రజిత, కనుపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించిన జనసేనపార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్

**- శివకోటి యాదవ్**



**నర్సంపేట జూన్ 27 (ప్రజా జ్యోతి) :** లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు కాసుల రవికుమార్ ఆహ్వానం మేరకు ఈరోజు నియోజకవర్గ నాయకులు మేరుగు శివకోటి యాదవ్ వారిని కలిసి, వారి ఇంట్లోనే స్వయంగా ఏర్పాటు చేసుకున్న వందలాది మందికి ఉపయోగపడే లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించి తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా రవికుమార్ గారు పుస్తక పఠన ఆవశ్యకతను తెలియజేసే తాను స్వయంగా రచించిన కొన్ని పుస్తకాలను శివకోటి యాదవ్ కు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా శివ కోటి యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల వికాసమే లక్ష్యంగా గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కవి, ఉపాధ్యాయుడు, గ్రంథాల ఉద్యమకారుడు కాసుల రవికుమార్ సేవలు అభినందనీయం, ఆదర్శం, గొప్పవని, తెలిపారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తు కోసం లీడ్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో తమ వంతు భాగస్వామ్యం తప్పకుండా ఉంటుంది అని అన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణ కోసం

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి
- ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణలో చురుకుగా పాల్గొనాలి
- అర్హులైన ప్రతి ఒక్క ఓటర్ పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం మన బాధ్యత
- పార్టీ శ్రేణులు అందరూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి
- టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి





**రాయపర్తి జూన్ 27 ప్రజా జ్యోతి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారూ. శనివారం రాయపర్తి మండల సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో సమావేశమైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.వరంగల్ జిల్లా రాయపర్తి మండల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు పార్టీ శ్రేణులందరూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, పార్టీ శ్రేణులు సంబంధిత బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సవరణ, ధృవీకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొంటూ, ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ఝాన్సీ రాజేందర్ రెడ్డిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాలతో యువతలో కొత్త ఆశలు



**హసన్‌పర్తి, జూన్ 27(ప్రజాజ్యోతి) :** యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహిస్తున్న కౌశల మహోత్సవం--2026 ద్వారా ఐదు వేలకుపైగా ఉద్యోగ, శిక్షణ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. శనివారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ విద్యాసంస్థల సభామందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, కిట్స్ విద్యాసంస్థల అధ్యక్షుడు వొడితల సతీశ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ తదితరులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువతకు యాభైకి పైగా ప్రముఖ సంస్థల్లో ఐదు వేలకుపైగా ఉద్యోగ, శిక్షణ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఒకే వేదికపై సంస్థలు నేరుగా అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మరింత సులభంగా లభిస్తాయన్నారు. కేవలం పట్టభద్రులు, ఇంజినీరింగ్ విద్యార్థులకే కాకుండా, మధ్యలో చదువు మానేసిన వారు, పారిశ్రామిక శిక్షణ పూర్తి చేసిన వారు, డిప్లొమా చదివిన వారందరికీ వారి అర్హతలకు తగిన అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగ ఎంపికలో అవకాశం రాకపోయినా నిరాశ చెందకుండా ప్రభుత్వం అందించే ఉచిత నైపుణ్య శిక్షణను వినియోగించుకుని మరిన్ని అవకాశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తాను కూడా కష్టపడి, తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ఉన్నత స్థాయికి చేరుకున్నానని పేర్కొంటూ యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన యువతకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, కిట్స్ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

**- దశదిన కర్మకు రూ.6 వేల ఆర్థిక సహాయం**



**ఏటూరునాగారం, జూన్ 27 ప్రజా జ్యోతి :** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన కప్ప సమ్మక్క ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ. 6,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలు కష్టకాలంలో ఒంటరిగా లేవని, ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా పేదలకు చేయూతనివ్వడం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, శివాలయం చైర్మన్ మడుగూరి ప్రసాద్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, పోలేబోయిన గోపాల్, గంపల శివ.కే. రంజిత్, చామర్తి కిషోర్, వార్డు సభ్యుడు నగవత్ కిరణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల కిరణ్, ఇర్సవడ్ల కిరణ్, కూనూరు కృష్ణ, పెద్దబోయిన సమ్మయ్య, వావిలాల సాంబశివరావు, సరికొప్పుల భాస్కర్, రవి తదితరులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనకు ప్రజలు సహకరించాలి





**జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

పటిష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ సుజాత ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమ రేషన్ ఫారాలు, రిజిస్టర్ లో నమోదులు, యాప్ ఎంట్రీలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఓటరు జాబితా ప్రకారం మ్యాపింగ్ చేయాల్సి ఉన్నదని తెలిపారు. బూత్ స్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని అందులో ఉన్న వివరాలు నమోదు చేయాలని ఓటర్లకు అవగహన కల్పించారు. ప్రజలు సమగ్ర సమాచారం అందించి సహకరించాలని కోరారు. అదేవిధంగా, యువత 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల ద్వారా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. జిల్లాలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీకి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రం 223 పరిధిలో 1171 మంది ఓటర్లున్నారని వారందరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని సూచించారు. ఎన్యూమ రేషన్ ఫారాలు ఇచ్చిన వ్యక్తులకు అక్నాలెడ్జి ఇవ్వాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పర్యవేక్షణ చేస్తారని ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి సృజనాత్మక విద్యకు వరంగల్ వేదిక







**- రాష్ట్రంలో తొలిసారిగా రూపుదిద్దుకున్న నూతన విద్యాసంస్థ**

**హసన్‌పర్తి, జూన్ 27(ప్రజాజ్యోతి) :** సృజనాత్మక విద్యారంగంలో వరంగల్ మరో మైలురాయిని చేరుకుంది. హైదరాబాద్ వెలుపల తెలంగాణలో తొలిసారిగా ప్రపంచ స్థాయి రూపకల్పన విద్యను అందించే నూతన విద్యాసంస్థకు శనివారం శ్రీకారం చుట్టారు. ఎస్ఆర్ విశ్వవిద్యాలయం, హామ్‌స్టెక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూపకల్పన విద్యాలయాన్ని ప్రముఖ వస్త్రరూపకర్త, జాతీయ పురస్కార గ్రహీత నీతా లుల్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేగంగా విస్తరిస్తున్న సృజనాత్మక రంగంలో ఉన్న అపార అవకాశాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, భవిష్యత్ ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. వస్త్ర రూపకల్పన, అంతర్గత అలంకరణ రూపకల్పన విభాగాల్లో పట్టభద్ర స్థాయి విద్యను అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మూడు దశాబ్దాలకు పైగా రూపకల్పన విద్యలో విశేష అనుభవం కలిగిన హామ్‌స్టెక్, ఐదు దశాబ్దాలుగా విద్యారంగంలో సేవలందిస్తున్న ఎస్ఆర్ విశ్వవిద్యాలయంతో కలిసి ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేసింది. విశాలమైన ప్రాంగణంలో అత్యాధునిక సదుపాయాలతో రూపొందించిన ఈ కేంద్రంలో విద్యతో పాటు ప్రత్యక్ష శిక్షణ, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నీతా లుల్లా మాట్లాడుతూ, కాలానుగుణంగా రూపకల్పన విద్యలో మార్పులు అవసరమని, సృజనాత్మక ఆలోచనలే విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు. నేర్చుకోవాలనే తపన ఉన్న వారికి ఈ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ విద్యాసంస్థకు మార్గదర్శకురాలిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిర్వహించిన వస్త్ర ప్రదర్శన విశేష ఆకర్షణగా నిలిచింది. నీతా లుల్లా మార్గదర్శకత్వంలో విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పరిశ్రమ ఆధారిత శిక్షణకు ఇది నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

హామ్‌స్టెక్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, తమకు ఉన్న మూడు దశాబ్దాల అనుభవాన్ని తెలంగాణ విద్యార్థులకు అందించడం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ, నిపుణుల మార్గదర్శకత్వం, అంతర్జాతీయ అవకాశాలు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎస్ఆర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి దీపక్ గార్గ్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్యను అందించడంలో ఈ విద్యాలయం కీలక ఘట్టమని పేర్కొన్నారు. సృజనాత్మకత, నవీన ఆలోచన, ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించేలా విద్యా విధానాన్ని రూపొందించామని తెలిపారు. విశ్వవిద్యాలయ కులపతి ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు ప్రపంచ స్థాయి అవకాశాలను విద్యార్థులకు అందించడమే లక్ష్యమన్నారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే నిపుణులను తీర్చిదిద్దడంలో ఈ విద్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రముఖ రూపకర్త నీతా లుల్లాతో ముఖాముఖి నిర్వహించారు. పరిశ్రమ నిపుణులతో చర్చించి రూపకల్పన రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన పొందారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఆధునిక సౌకర్యాలను సందర్శించి పరిశీలించారు. సృజనాత్మక విద్యారంగానికి కొత్త ఊపునిచ్చే ఈ విద్యాసంస్థ తెలంగాణలో రూపకల్పన విద్యకు నూతన దిశను చూపనుండగా, భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలకు కేంద్రంగా నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నిమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాయితోజు లక్ష్మిని పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూన్ 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన కాయితోజు లక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వారిని శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు హాస్పిటల్ లో పరామర్శించి, కుటుంబ సభ్యులను మనోధైర్యం కలిపించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, జిల్లా నాయకులు ఏలే సుందర్, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, యాకమా చారీ తదితరులు పాల్గొన్నారు.

## సహకార ఉద్యమానికి చిరస్మరణీయ సారథి

**- ఎ.కె. విశ్వనాథ్ రెడ్డి**



**భీమదేవరపల్లి జూన్ 27 (ప్రజా జ్యోతి) :** కాలం మనిషిని దూరం చేయగలదు... కానీ ఆయన చేసిన సేవలను చెరిపేయలేదు. నలభై ఏళ్లు గడిచినా రైతు నోట వినిపించే పేరు కీ.శే. ఎ.కె. విశ్వనాథ్ రెడ్డి. రైతు సంక్షేమమే తన జీవిత లక్ష్యంగా భావించి, సహకార ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేస్తూ వేలాది మంది రైతులకు అండగా నిలిచిన మహనీయుడు ఆయన. వ్యవసాయం కష్టాల్లో ఉన్న రోజుల్లో రైతుకు ధైర్యం చెప్పిన వ్యక్తిగా, సహకార సంఘాలను రైతు అభివృద్ధికి వేదికగా తీర్చిదిద్దిన నాయకుడిగా ఆయన సేవలు నేటికీ ఆదర్శంగా నిలిచాయి. ఆయన భౌతికంగా దూరమైనా... ఆయన ఆశయాలు, రైతు పట్ల ఉన్న నిబద్ధత నేటికీ అనేక మంది రైతుల జీవితాల్లో సజీవంగా ఉన్నాయి. కీ.శే. ఎ.కె.విశ్వనాథ్ రెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు సంఘ ప్రధాన కార్యాలయంలో సంతాప సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు, రైతు సేవలో ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించుకోనున్నారు. రైతు కోసం బతికిన మనిషి... రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి... అదే ఎ.కె.విశ్వనాథ్ రెడ్డి.

## మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్స్

**- ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్**

**మహాముత్తారం, జూన్ 28 ప్రజాజ్యోతి :** దొబ్బలపాడు మోడల్ స్కూల్‌లో 6 నుండి ఇంటర్ రెండవ సంవత్సరంలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సోమవారం మరియు మంగళవారాల్లో తమ టీసీ మరియు స్టడీ సర్టిఫికెట్స్ తీసుకొని స్కూల్‌కి రావాల్సిందిగా ప్రిన్సిపాల్ సూచించారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న పీజీటీ బోటనీ పోస్ట్ నకు గంటల ప్రాతిపదికన పనిచేయుటకు ఎమ్మెస్సీ బోటనీ మరియు బిఈడి అర్హత గల అభ్యర్థులు మంగళవారం లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో డెమో కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు.

## గబ్బెట ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్, కంప్యూటర్ ప్రారంభం



**రఘునాథపల్లి, జూన్ 27( ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండలం గబ్బెట ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్, కంప్యూటర్ను శనివారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రాథమిక సాయి నుండి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం అన్నారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన హామీ మేరకు పాఠశాలలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సేవలను సదుపాయాలను ఉపయోగించుకొని భావిభారత పౌరులుగా ఎదగాలనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్ ఉపేంద్ర ప్రారంభించగా, ఇన్ఫోసిస్ సాఫ్ట్వేర్ కంపెనీ అందజేసిన కంప్యూటర్ను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎలీషా యాద లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునంద, ఉపాధ్యాయులు థామసమ్మ, విజయ మేరీ, శివకుమార్, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కొత్త పట్టాదారులు రైతు భరోసా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

**- జూలై 5లోగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని సూచన**

**ధర్మసాగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి):** ధర్మసాగర్ మండలంలోని 15-06-2026 వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందేందుకు జూలై 5లోగా తమ పరిధిలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. దరఖాస్తు పత్రంలో ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబరును మాత్రమే నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆధార్ కార్డు నకలు, బ్యాంకు పొదుపు ఖాతా మొదటి పేజీ నకలు తప్పనిసరిగా జత చేయాలని పేర్కొన్నారు. అర్హులైన రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారుల చరవాణి నంబర్లు:

ధర్మసాగర్, ఉనికిచెర్ల -- ఆర్. దివ్య -- 9281039540

ఎల్కుర్తి, ముప్పారం -- ఎన్. రాజేందర్ -- 9281039541

పెదపెండ్యాల, ధర్మపురం, మల్లకపల్లి -- రామదేవి -- 9281039543

తాటికాయల, జానకీపూర్, క్యాతంపల్లి -- ఎం. బాలకృష్ణ -- 9281039544

నారాయణగిరి, దేవునూరు, సోమదేవరపల్లి -- ఎం.ముజాహిద్ -- 9281039542

అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకొని రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# 34వ వార్డు ఎర్రకుంట వాగు పూడికతీత పనులు ప్రారంభం

వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు

కోదాడ టౌన్,జూన్ 27 (ప్రజా జ్యోతి): వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరద ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టామని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఏర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని 34వ వార్డు ఎర్రకుంట వాగులో పూడికతీత, గుర్రపు డెక్క,పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు పనులను





ఆమె స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో వాగులో పూడిక, వ్యర్థాల కారణంగా వరద నీరు సాఫీగా ముందుకు సాగక పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకే వర్షాలు పడకముందే ముందస్తు చర్యలతో వాగును శుభ్రం చేయిస్తున్నామని వివరించారు. వరద నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండు, 33 వ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి ఏసు పాదం, డి ఈ సాయి లక్ష్మి, తోట శ్రీను, పుల్లయ్య, గోపయ్య, తిరుప్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## తిరపమ్మ మృతికి బీజేపీ నాయకుల సంతాపం

తిరపమ్మ మృతి బిజెపి పార్టీకి తీరని లోటు

కోదాడ టౌన్, జూన్ 27 (ప్రజా జ్యోతి): కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు,



సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి బాబు మాతృమూర్తి తిరపమ్మ కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నియోజకవర్గ, మండల నాయకులు గణపవరం లోని వారి నివాసానికి చేరుకుని తిరపమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిడమర్తి బాబు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తిరపమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు, ఉపాధ్యక్షులు జాబెట్టి పూర్ణయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బేతం చెవిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్

గరిడేపల్లి,జూన్ 27 (ప్రజా జ్యోతి): రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా



పథకానికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తెలిపారు. జూన్ 15వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూలై 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.అర్హులైన రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ ప్రతులను సమర్పించా లని సూచించారు.అర్హత కలిగిన ఒక్క రైతు కూడా ఈ పథకానికి దూరం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.రైతులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోండి, వ్యసనాలకు దూరంగా ఉండండి

- మత్తుతో జీవితాలను అంధకారం చేసుకోవద్దు
- డ్రగ్స్ బారిన పడితే భవిష్యత్తు అంధకారమే
- సీనియర్ సివిల్ జడ్జి సురేష్
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య
- సనా ఇంజనీరింగ్ కళాశాల, తేజ విద్యాలయాలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు

కోదాడ టౌన్, జూన్ 27 (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని తేజ విద్యాలయ, సనా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తేజ విద్యాలయా నందు సీనియర్ సివిల్ జడ్జి సురేష్, సనా ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.
విద్యార్థి దశ నుంచే చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. యువత మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా వల్ల ఎదురయ్యే చట్టపరమైన కఠిన శిక్షలను, వివిధ న్యాయపరమైన అంశాలను ఆమె విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదస్సులో రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్





గోపిరెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, యశ్వంత్ రామారావు, ఉయ్యాల నరసయ్య, పెద్దబ్బాయి,నవీన్, హుస్సేన్, శరత్ కుమార్, రియాజ్, కళాశాల అధ్యాపకులు, న్యాయశాఖ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

నూతనకల్, జూన్ 27 (ప్రజాజ్యోతి): నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో,డ్రగ్స్ మాదకద్రవ్యాలు,మద్యపానం, బెట్టింగ్ యాప్ లు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) జిల్లా ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగులు ఉద్యోగాలు లేక కోచింగ్ సెంటర్ల చుట్టూ ప్రైవేట్ కంపెనీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని వారు అన్నారు.కోచింగ్ సెంటర్లో వేలకు వేల రూపాయలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకుంటూ పట్టణాలలో రూమ్ లు అద్దెకు తీసుకొని



అధ్యక్షులు నల్గొండ నాగయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గునుగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పివైఎల్ సూర్యాపేట డివిజన్ మహాసభ లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్,మాదకద్రవ్యాల చలామణి రోజురోజుకు పెరిగిపోతుందని,వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, నిఘా,పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డ్రగ్స్,మాదకద్రవ్యాలు,బెట్టింగ్ యాప్ ల మూలంగా యువత చెడు వ్యసనాల బారిన పడి అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. బెట్టింగ్ యాప్ ల మూలంగా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇలాంటి యాప్ లను వెంటనే నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని వారు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సైతం నిరుద్యోగులను మోసం చేస్తూ కాలం వెళ్ళదీస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, బెట్టింగ్ యాప్లను నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, రమేష్,గిరి బాబు,ప్రవీణ్,గాంధీ, బి వెంకన్న,సతీష్,గణేష్,మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పారదర్శకతే లక్ష్యం

కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కీలక దిశా నిర్దేశం

హాలియా,జూన్27(ప్రజా జ్యోతి) నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. హాలియా పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం తండా మండల పట్టణ పరిధిలో బూతులు ఆఫీసర్లతో (బిఎల్ఓ) కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్లు ( బిఎల్ఎ) సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి నిశితంగా సర్వే చేయాలని, చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడంతోపాటు చిరునామాలు దొర్లిన తప్పులను సరిచేయాలని స్పష్టం చేశారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతి యువకులందరికి ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అత్యంత పారదర్శకమైన ఓటర్ లిస్టును రూపొందించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం,మండల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ..

నూతనకల్..జూన్ 27 (ప్రజా జ్యోతి): జూన్ 15 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన మండలంలోని రైతులు జూలై 5 లోపు రైతు భరోసా పథకానికి



దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో రైతు భరోసా పథకానికి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. అర్హత కలిగిన రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కొత్త పట్టాదారులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

★ మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి

పాలకీడు ,జూన్ 27 (ప్రజా జ్యోతి): రైతులకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా పథకానికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. జూన్ 15వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూలై 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.అర్హులైన రైతులు దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ ప్రతులను సమర్పించా లని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతు కూడా ఈ పథకానికి దూరం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.రైతులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఫార్మర్ రిజిస్టర్ చేసుకొని వాళ్ళు తప్పక చేసుకోవాలని కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరి అని తెలిపారు.

## చిన్నారులకు పలకల పంపిణీ..

నూతనకల్, జూన్ 27 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలలోని ప్రీ ప్రైమరీ (ఒకటవ తరగతి) విద్యార్థులకు నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పలకల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్



మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతుల కళావతి, ఉపాధ్యాయులు మాధవి,జ్యోతి, ఫౌండేషన్ సభ్యులు చిర్ర శ్రీనాథ్ గౌడ్,గుండా శరత్ వర్మ, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ లో రూ.15 లక్షలతో మోడ్రన్ టాయిలెట్

హాలియా,జూన్27(ప్రజా జ్యోతి) హాలియా మున్సిపాలిటీలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు స్థానిక ప్రజల దశాబ్దాల నిరీక్షణకు స్థిరపడింది. బస్టాండుకు వచ్చే ప్రయాణికుల అత్యవసర అవసరాలను తీర్చేందుకు పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు కేంద్ర గృహ పట్టణ మంత్రిత్వ శాఖ



ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధుల నుంచి రూ.15 లక్షల వ్యయంతో అత్యాధునిక ప్రజా శౌచాలయాన్ని (మోడరన్ టాయిలెట్) నిర్మించనున్నారు.ఈ పనులకు శనివారం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉండే హాలియా బస్టాండ్ lo సరైన పారిశుద్ధ్య వసతులు లేక ప్రజలు ముఖ్యంగా మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఈ అత్యాధునిక సౌచాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మోడరన్ టాయిలెట్ లో మహిళలు పురుషులతో పాటు దివ్యాంగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని దీనివల్ల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు,దేపావత్ ప్రసాద్ నాయక్,వార్డ్ కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్, ఎడవల్లి రంజిత్,కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి మహమ్మద్ రషీద్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కుకడాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమగ్ర సవరణ
(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన
## మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్





**జహీరాబాద్, జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** దిగ్వాల్ గ్రామంలో 121 బూత్ లో జరుగు తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని లిమాజీ మంత్రివర్యులు డా॥ఏ. చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ ఓ"ఎస్ తో కలిసి ఇంటింటికీ జరుగుతున్న ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను సమీక్షించారు. ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సరిచూసు కుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలందరూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడంలో బిఎల్ ఓ సేవలు ఎంతో కీలకమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, కోహిర్ మండల అధ్యక్షులు సువర్ణ-మల్లన్న పాటిల్, గ్రామ సర్పంచ్ అహ్మద్ అలీ, సర్పంచులు సయ్యద్ లైక్, రాజ్ కుమార్, గ్రామ వార్డ్ మెంబెర్ గాబ్రియేల్, కాంగ్రెస్ నాయకులు సుధీర్, ఇక్బాల్, గౌస్, మాజిద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ



**కల్హే ర్ , జూన్ 27: ప్రజా జ్యోతి** కల్హే ర్ మండల కేంద్రం కల్హే ర్ మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు భక్తులకు, ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఇమామ్ హుస్సేన్.హాసన్.ల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ మొహర్రం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తూ షర్బత్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం యువత, యువజన సంఘాల సభ్యులు, పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గాజుల రియాజ్. ఎండీ. ఫారోక్. ఇస్మాయిల్. గౌస్. అజీజ్.. అన్సర్. యమకులను షర్బత్ పంపిణీ చేసిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

## బాచేపల్లిలో కారు దగ్ధం

▫ కేసు నమోదు: ఎస్ఐ రవి గౌడ్



**కల్హే ర్. 27.జూన్. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుకు నిప్పు పెట్టిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బచేపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం అశోక్ (తండ్రి: రామయ్య) తన స్విఫ్ట్ (జక్సీ )కారును గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద పార్క్ చేసి ఉంచాడు. శుక్రవారం (26-06-2026) రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారుకు నిప్పు పెట్టినట్లు ఫిర్యాదు అందింది. దీంతో కారు అగ్నికి ఆహుతైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు విచారణ కొనసాగుతోందని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

కల్వల ఆదర్శ పాఠశాల
## కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కోసం

**కేసముద్రం , జూన్ 27(ప్రజాజ్యోతి):** కేసముద్రంమండలం కల్వల ఆదర్శ పాఠశాల, మరియు కళాశాల 2026 27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 27 ,29 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ పరిమి నవీన్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లకు కల్వల పాఠశాల, కళాశాల సీట్లను ఆఫ్లైన్ పద్ధతిలో నింపుతున్నట్లు ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో పాఠశాలకు హాజరై అప్లికేషన్ ఫారంమును సమర్పించి విద్యార్థిని విద్యార్థులు సీటు పొందవచ్చని ప్రిన్సిపల్ పరిమి నవీన్ తెలిపారు ఈ సదవకాశాన్ని విద్యార్థులు విద్యార్థులు ఉపయోగించుకోవాలని అదేవిధంగా జూనియర్ కళాశాలలో ఈ అకాడమిక్ విద్యా సంవత్సరం నుండి ఏసీఈ కొత్త కోర్సుని ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు.



# నిర్లక్ష్యం నీడలో ప్రజాప్రయోజనం పార్కులు

▫ సామాన్య ప్రజలు ప్రశ్నిస్తే గాని ప్రత్యేకంగా పట్టించుకోని అధికారులు

▫ కోట్ల రూపాయల ప్రజాధనం వృధా - జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత



**జహీరాబాద్, జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో అనేకచోట్ల కాలనీలలోని పార్కులలో ప్రజల అవసరం కోసం పార్కులను ఏర్పాటు చేసి ప్రజలు ఉదయం నడక చేయడానికి సౌకర్యవంతంగా ఉండేటట్లు పార్కులను కోట్ల రూపాయలు పెట్టి తీర్చి దిద్దినారు. కానీ వాటి మీద ప్రత్యేక శ్రద్ధ లేనందుకు పిచ్చి మొక్కలు ముళ్ళకంపలతో నిండిపోయి ప్రజలు వినియోగించుకోవడానికి అసౌకర్యవంతంగా తయారై ముళ్ళ పొదలు పెంటకుప్పల్లాగా తయారైనాయి ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలోని ఐడిఎస్ఎండి కాలనీలో గల పార్కు ప్రత్యేక పర్యవేక్షణ లేక పిచ్చిముక్కలు మొలసి ఒక చిన్న అడవిలాగ తయారయింది. గత నాలుగు సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు పెట్టి ఈ పార్కు చుట్టూ కంచవేసి ఉదయం పూట ప్రజలు నడవడానికి సౌకర్యాలు కల్పించినారు. ఆ తర్వాత ఆ పార్కును పూర్తిగా మర్చి పోయినారు. కేవలం ఆరు నెలలు మాత్రమే ఆ పార్కు ప్రజలకు వినియోగించుకోవడానికి వచ్చినది ప్రత్యేక పర్యవేక్షణ లేక పార్కులో పందులు వీధి కుక్కలు వీధి పశువులు చేరి కంచెను మొత్తము నాశనం చేసినాయి. ఇష్టం వచ్చిన పిచ్చి మొక్కలన్నీ పెరిగి ప్రజలకు వాడుకోడానికి రావడం లేదు. కావున పురపాలక సంఘం అధికారులు తమ పరిధిలోకి వచ్చే ప్రజా ప్రతినిధులు ఇలాంటి పార్కులపై స్పందించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలి ప్రజలకు నడవడానికి పనికి వచ్చే పార్కులు అసౌకర్యంగా తయారై నందుకు చాలామంది ప్రజలు రోడ్లపై ఉదయం పూట నడవడంతో అనేక సందర్భాలలో ప్రమాదాలకు గురవుతున్నారు. అందులో ముఖ్యంగా వృద్ధులకు చిన్న పిల్లలకు మహిళ లకు గర్భిణీ స్త్రీలకు ఇలాంటి పార్కులు చాలా ఉపయోగపడతాయి కానీ అసౌకర్యంగా ఉన్నందుకు రోడ్ల పైన వెళ్లి నడవల్సిన పరిస్థితి ఉంది కావున జహీరాబాద్ పట్టణ ప్రజల పక్షాన ఇలాంటి పార్కులను అధికారులు నాయకులు గుర్తించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దిప్రజలకు అందించాలని కోరడమైనది.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం


▫ ఎస్ఐఆర్ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ 9వ వార్డులో నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతితో కలిసి సర్వే నిర్వహణను సమీక్షించి అధికారులకు, బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోవడం, వివరాల్లో తప్పులు ఉండటం వంటి సమస్యలను ఈ ప్రత్యేక సర్వే ద్వారా సరిచేసుకోవచ్చన్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి, ఎలాంటి పొరపాట్లు లేని పారదర్శక ఓటరు జాబితాను రూపొందించేలా కృషి చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై యువత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆన్‌లైన్ లేదా బీఎల్ఓల ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఈ సర్వే మంచి అవకాశమని తెలిపారు. సర్వే కోసం వచ్చే అధికారులకు వార్డు ప్రజలు, స్థానిక నాయకులు పూర్తిస్థాయిలో సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు సుబుర్, మైతాబ్, రుక్మిణి గోపాల్ రెడ్డి, బి. రాజు, వివేకానంద, నాయకులు వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, రమేష్ చౌహాన్, స్థానిక బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్హేర్ పిట్లం రహదారి దుస్థితిపై ప్రజల ఆందోళన

▫ మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే, ఎంపీకి ప్రజల విన్నపం.!?



**కల్హే ర్. 27. జూన్ ప్రజా జ్యోతి.** 108. అత్యవసృష్టి అత్యవసర చికిత్స అంబులెన్స్ లోనే ఎన్నో ప్రసవాలు రహదారి బాగా లేక ఎన్నో మరణాలు కారణం ఒక్కటే చెడిన రోడ్డు ప్రాణాలకు ముప్పు. పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది ముప్పై పడకల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ఉద్యోగులు ఎవరైనా సకాలంలో రావాలంటే ఎన్నో కష్టాలు తీరు భరించుకుంటూ చెడిపోయిన రోడ్డుపై .ప్రాణాలు అరచేతులు పెట్టుకొని తమ విధులు నిర్వహించుకుంటున్నారు. కారణం మరమ్మత్తులకు నోచని రహదారుల వలన పిట్లం: కల్హే ర్ --పిట్లం ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న మార్గం కారణంగా నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల ముప్పు రోజురోజుకు పెరుగుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అయిన ఎమ్మెల్యే శ్రీ సంజీవ్ రెడ్డి , పార్లమెంట్ సభ్యుడు శ్రీ సురేష్ షెట్లగార్ కి స్థానిక నాయకులు, గ్రామస్తులు పలుసార్లు వినతిపత్రాలు సమర్పించారు ముఖాముఖిగా ఎన్నోసార్లు పత్రికలలో కథనాలరూపాలలో జరుగుతున్న కష్టనష్టాలపై రోడ్డు వలన. తల దగ్గర ఒక్క 161 జాతీయ రహదారి ఉన్న కేవలం ఐదు కిలోమీటర్ల లో ఉన్న గ్రామాలకు చేరాలంటే కనీసం ఒక గంట పడుతుంది కారణం చెడిన రోడ్డు వర్షాకాలం ప్రారంభమైన తర్వాత రహదారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని, గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వారు వివరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా వెంటనే అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టి, రహదారిని ప్రయాణానికి అనువుగా మార్చాలని ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, "ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలస్యం చేయకుండా కలియహెర్--పిట్లం రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి. వర్షాకాలంలో మరిన్ని ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

▫ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలి

▫ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అదే విధంగా స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములు కావాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 'అనెంట్ డిజిటల్' సంస్థ సౌజన్యంతో 10 ల్యాప్‌టాప్‌లు, 'లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్' ఆధ్వర్యంలో 200 భోజన ప్లేట్లు, నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చి నారాయణఖేడ్ వంటి మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని కోరారు. డిజిటల్ యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, అనెంట్ డిజిటల్ సంస్థ ల్యాప్‌టాప్‌లు అందించడం, లయన్స్ క్లబ్ వారు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

**' నో అడ్మిషన్' బోర్డు ప్రభుత్వ పాఠశాల విజయానికి నిదర్శనం**

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిస్థాయికి చేరడంతో "నో అడ్మిషన్" బోర్డు ఏర్పాటు చేయడం పాఠశాల గొప్పతనానికి, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ఇదే విధంగా అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు పండరి రెడ్డి, లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్ అధ్యక్షుడు అర్జిత్ సింగ్ ముజ్రాల్, శివ చరణ్, పవన్, హెచ్ఎం మన్మధ కిషోర్, ఎంఈఓ విశ్వనాథ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్ ఆచార్య, మల్లేశం, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, అమీద్, యూసుఫ్, ముధసిర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అనెంట్ డిజిటల్ సంస్థ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం

▫ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు: డాక్టర్ జెహేభ

**కల్హే ర్ జూన్ 27: ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం (జూన్ 28, 2026) పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జననం నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు. కల్హే ర్ మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జెహేబా మాట్లాడుతూ, భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, కొన్ని దేశాల్లో పోలియో ఇంకా కొనసాగుతోందని, వ్యాధి మళ్లీ వ్యాపించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సారి పోలియో మోతాదును పిల్లలకు అందించాలని సూచించారు. తల్లిదండ్రులు అపోహలను నమ్మకుండా, తమ పిల్లలకు అన్ని రకాల టీకాలతో పాటు పోలియో చుక్కలు కూడా వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలియో నుంచి చిన్నారులను రక్షించడంలో ఈ చుక్కలు అత్యంత ప్రభావవంతమైనవని పేర్కొన్నారు. పోలియో నిర్మూలనలో దేశానికి సహకరించాలని, మరిన్ని వివరాల కోసం సమీపంలోని డాక్టర్, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం లేదా అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.యెజ.ఎం ) తెలంగాణ మిషన్ డైరెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి పిల్లవానికి పోలియో చుక్కలు ఇప్పించడం వారి యొక్క తల్లిదండ్రుల యొక్క ముఖ్య విధి బాధ్యత పెట్టి అవకాశాన్ని చదివినియోగం చేసుకోవాలని ఆరోగ్యశాఖ వారు తెలియజేయుచున్నారు.



## జూలై 9న వర్కింగ్ జర్నలిస్టుల మహాసభ !


జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, విష్ణు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజెఐజేయు) మహాసభ వచ్చే నెల 9వ తేదీన సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా అర్హులైన వారికి ఇంటి స్థలం తో పాటు హెల్త్ కార్డును ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని ఎప్పటినుంచో కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ, జర్నలిస్టులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. అంతేకాకుండా మిగిలిన వారందరికీ కూడా అక్రిడేషన్ కార్డులను జారీ చేయాల్సిందిగా తమ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామని వివరించారు. ఈ సమస్యలన్నింటిపై చర్చించడానికి జిల్లా మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. జూలై 9న ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్ తో పాటు సంఘం రాష్ట్ర నేతలు పాల్గొంటారని చెప్పారు. జిల్లా మంత్రి తో పాటు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని వివరించారు. అందువల్ల జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ మహాసభకు తరలి కావాల్సిందిగా కోరారు. జర్నలిస్టుల ఐక్యతను చాటి చెప్పేందుకు సువర్ణ అవకాశమని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక కూడా ఆ రోజు నిర్వహిస్తామని తెలిపారు. అందువల్ల ప్రతి జర్నలిస్టు మహాసభకు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

▫ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలను పరిశీలించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. గత విద్యా ఫలితాలను సమీక్షించిన ఆయన, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మరియు మార్కులు ఆశించిన స్థాయిలో లేకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) తక్కువగా ఉండటంపై ఆరా తీసి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించే చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలలో మౌలిక వసతుల పరిస్థితిపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మరుగుదొడ్లు తదితర అత్యవసర సౌకర్యాలు అవసరమైతే వాటిని తక్షణమే ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వర్షపు నీటి తొలగింపు పనులను
## పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**మరిపెడ,జూన్27(ప్రజాజ్యోతి):** మరిపెడ పట్టణంలో శనివారం కురిసిన భారీ వర్షానికి 3వ,9వ వార్డుల పరిధిలోని కార్గిల్ సెంటర్,గ్యామా తండా ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా నిలిచింది. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వర్షంలోనే సంబంధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. జేసీబీ సహాయంతో నిలిచిన వర్షపు నీటిని తొలగించే పనులను పర్యవేక్షిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య చర్యలు,డ్రైనేజీల శుభ్రపరిచే పనులు నిరంతరం కొనసాగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు తక్షణ సేవలు అందించాలని సూచించారు. స్థానికులు సైతం మున్సిపల్ యంత్రాంగం వేగంగా స్పందించి నీటి తొలగింపు చర్యలు చేపట్టడాన్ని అభినందించారు.

### సంగారెడ్డి జిల్లా బీజేపీ

# ఓబీసీ అధ్యక్షుడుగా కోణం విఠల్





**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని టింకటి గ్రామానికి చెందిన కోణం విఠల్ నియామకం అయ్యారు. శనివారం నూతనంగా నూతనంగా సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన కోణం విఠల్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి. సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓబిసి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్ రావు.. రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు ఆనంద్ గౌడ్... నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎమ్ అధ్యక్షుడు బుగుడాల కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

● చెత్తను నాలుగు విభాగాలుగా విడదీసి తీసుకోవాలి

● సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్–2026 అమలుకు కార్యాచరణ ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 27:** జూలై ఒకటవ తేదీ నుంచి జిల్లాలో చెత్త వేరు చేసి తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించా రు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘన వ్యర్థాల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ.. జులై ఒకటవ తేదీ నుంచి చెత్తను వేరు చేయకుండా ఇవ్వరాద న్నారు.ఇండ్లలోని వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. హోటల్స్, హాస్టల్స్, పరిశ్రమలు, రెస్టారెంట్లు, ధాబాలు, హాస్పిటల్స్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సొంతంగా వ్యర్థాల నిర్వహణ చేసుకోవాలన్నారు. వాటన్నింటికీ ముందస్తు సమాచారం ఇవ్వాల



న్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్త సేకరణ కోసం నాలుగు వేరు వేరు డబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్– 2026 అమలుకు కార్యాచరణ.. శాఖల సమన్వయం తప్పనిసరి జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమా లు–2026ను సమర్థవం తంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవం తమైన వాతావ రణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపీడీవోలు, ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయల్ల అరెస్ట్

● గంగాయిపల్లి అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై దాడి

● ఐదుగురు అరెస్టు.. రూ.11,230 నగదు, ఐదు ఫోన్లు స్వాధీనం

● మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు వెల్లడి

**మెదక్ (ప్రజాజ్యోతి)** జిల్లా లోని శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం దాడి నిర్వహించిన పోలీసులు నిందితులను అదుపులోకి





తీసుకున్నారు. అరెస్టైన వారిలో ఇటిక్యాల రేవంత్ రెడ్డి, బానోత్ కంద్యా, నల్ల పేరమాన్లు, జిట్ట సత్యనారాయణ, ఎ. ప్రశాంత్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.11,230 నగదుతో పాటు ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల పై నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపా రు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# ఓటర్లు ప్రతిఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలి

● వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ● మెదక్ పట్టణంలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ




**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 27:** ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ పేర్కొన్నారు.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు శనివారం నాడు మెదక్ పట్టణంలోని పిట్లం బేస్ ప్రాంతం, వార్డు నెం.14, 15లో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, బీఎల్ఓ నీలిమతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పాల్గొని ప్రజలకు ఫారాలు నింపే విధానం, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వాములై, ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. తొందరపాటుకు తావివ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలని కోరారు. వార్డు నెం.14, 15 పరిధిలోని ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో పాల్గొనాలని, ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి ● ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● ప్రత్యేక అధికారులు గుడిసెలలో నివాసం ఉండే వారిని గుర్తించి నివేదిక అందించాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 27:** నిరుపేదలకు నీడ కల్పించాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాకు మంజూరైన (8953) ఇళ్లకు గాను 81. శాతంతో (7271) ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తి అయిందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించా లని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పర్యటించి, నిర్మాణాలు వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వారం స్టేజీలవారీగా ఇళ్లను తుది దశకు పురోగతిలోకి తీసుకురావా లన్నారు.ఇసుక, గ్రావెల్ విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ అధికారులను ఆదేశించారు ఇప్పటికీ ప్రారంభించని ఇండ్లను వెంటనే ప్రారంభించి జూలై 15 వరకు పూర్తి చేయాల న్నారు ప్రతి రోజూ ఎన్ని ఇళ్లు పూర్తి అవుతున్నా యన్న అంశం మీద సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉ ఒడి ఇండ్లు నిర్మించుకోలే ని నిరుపేదలు మహిళా స్వయం సహాయక సభ్యులుగా ఉన్నట్లయితే డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవా లని డిఆర్ డిఓ ను ఆదేశించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ఇప్పుడు గుడిసెలో నివసించే వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు పోతున్నామ న్నారు. రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ ఆదేశాలతో అన్ని గ్రామాలు, నగర జనాభా ప్రాతిపదికన ఇళ్లు కేటాయించి లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నామన్నా రు ఇందుకుగాను ప్రత్యేక అధికారులు జిల్లాలోని ఆయా మండలాల్లో గుడిసెల్లో నివసించే వారిని త్వరితగతిన గుర్తించి నివేదికలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్స్ డిఈలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు ఉండాలి

● కేసుల దర్యాప్తులో నాణ్యతకు పెద్దపీట వేయాలి ● సాంకేతికతతో సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలి

● పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి ● జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 27 :** కేసుల దర్యాప్తులో నాణ్యతకు పెద్దపీట వేస్తూ బాధితుల కు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శిం చి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డు ల నిర్వహణ, స్వాధీన వాహనాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేసి, దయానంద్ కు రివర్డ్ మంజూరు చేశారు, శాఖ అందించిన సామగ్రిని జాగ్రత్తగా వినియోగించు కోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీసు సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి అన్ని రకాల విధుల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని, ప్రస్తుతం నేర్చుకుంటున్న అంశాలు సేవా కాలమంతా ఉ పయోగపడతాయని పేర్కొన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ ప్రతి కేసులో శాస్త్రీయ, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేక కార్యాచరణతో త్వరగా పరిష్కరించాలని, ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాల ను గుర్తించి బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించా లని, విలేజ్ పోలీస్ అధికారులు తమ గ్రామాలపై పూర్తి అవగాహ నతో గ్రామ పెద్దలు, యువ తతో సమన్వయం కొనసా గించా లని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల వివరాలను ఎప్పటికప్పు డు నవీకరిస్తూ నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్–2.0, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, స్టేషన్ రికార్డుల ను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అంకితభా వంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజా శేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



# వెంకట్రావుపేటలో ఘనంగా పీర్ల పండుగ

**తొగుట, జూన్ 27 (ప్రజాజ్యోతి):** తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో శనివారం కులమతాలకు అతీతంగా పీర్ల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లిం సోదరులు కలిసి పీర్ల ఆశిర్ఖానా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. గ్రామ పీర్లను వీధుల గుండా ఊరేగింపును నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పీర్ల పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, కుల మతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం అందరూ కలిసి నిర్వహించడం గ్రామ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఖమ్రుద్దీన్, షాకీర్ షాదుల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట,జూన్ 27 ,(ప్రజాజ్యోతి):** నేటి పల్స్ పోలియో కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.జిల్లాలో 0--5 సంవత్సరాల లోపు 94,321 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 568 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమం పర్యవేక్షణకు 57 మంది సూపర్వైజర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ అధికారులు నియమించగా, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 32 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, సిమెంట్ ఫ్యాక్టరీలు, క్వారీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక మొబైల్ బృందాలు పర్యటించి అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, బస్తీ దవాఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి అవసరమైన సూచనలు అందించినట్లు తెలిపారు.ఆదివారం కేంద్రాలకు రాలేని పిల్లలకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని కలెక్టర్ తెలిపారు.గతంలో పోలియో చుక్కలు వేసినా మరోసారి వేయించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి మరింత పెరుగుతుందని, కాబట్టి పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐసీడీఎస్, విద్యాశాఖతో పాటు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట,జూన్ 27 ,(ప్రజాజ్యోతి):** జిల్లాలో ఉపాధి హామీ, మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీరాజ్ తదితర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇంజినీరింగ్, హౌ సింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీల శు భ్రత, ఫాగింగ్, బ్లీచింగ్ చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు నిర్మించాలని, మిషన్ భగీరథ మరమ్మతులు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇప్పటికే 6,481 స్లాబ్‌లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష కి ముందు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో సెర్ప్ – దివ్యాంగుల అభివృద్ధి కార్యక్రమం హెలెన్ కెల్లర్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులందరితో కలిసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమేష్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డిప్యూటీ సిఈఓ, మిషన్ భగీరథ ఈఈ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 విజయవంతానికి బీఎల్వోలకు సహకరించాలి

**- పరిగి మున్సిపల్ కమిషనర్**
**- వార్డుల వారీగా బూత్ స్థాయి అధికారుల మ్యాపింగ్ పూర్తి**
**- కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి**

**పరిగి, జూన్ 27 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలో 2026 ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, ఈ ప్రక్రియను పారదర్శకంగా అలాగే సమర్థవంతంగా నిర్వహించేందుకు వార్డుల వారీగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వోలు) మ్యాపింగ్ పూర్తిచేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే మల్లేష్ తెలిపారు. ఈ మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు సంబంధించిన బీఎల్వోల వివరాల జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని కమిషనర్ కోరారు. తమ తమ వార్డుల పరిధిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్వోలకు స్థానికంగా పూర్తి సహకారం అందించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లోని తప్పుల సవరణ, పోలింగ్ కేంద్రాల తనిఖీలు తదితర కార్యక్రమాల్లో బీఎల్వోలకు అవసరమైన సహాయం అందించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతే లక్ష్యం

**ఆర్టీఐ చట్టం అమలుకు కలెక్టర్‌కు వినతి!**



**మోమిన్ పేట్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** శనివారం నాడు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సూర స్రవంతి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం--2005 (ఆర్టీఐ)ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా, సకాలంలో అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి సానుకూలంగా స్పందించి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు సత్వర సేవలు అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ వికారాబాద్ జిల్లా కార్యవర్గ గౌరవ సభ్యులు మహమ్మద్ గౌస్, గుజ్జరి మహేందర్, దుర్గం చెరువు గోపాల్, పాత్లోత్ పెంట్యా, కొండనోళ్ల నరేష్, మోతే అశోక్, మర్పల్లి ప్రభాకర్, బీజే గోరెప్ప, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పారదర్శక పాలన -- ప్రజల హక్కుల పరిరక్షణ -- సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలే మా లక్ష్యం అని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## ఎఫ్.సి.ఎన్‌లో ఘనంగా లింగరం సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**
**- శాలువాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, అంబటి ప్రభాకర్**
**- ఎఫ్ సి ఎన్ ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటుచేసిన వార్డు సభ్యుడు నందు**







**కొత్తూర్ జూన్ 27 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగరం సురేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఎఫ్‌సిఎన్ వృద్ధాశ్రమంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు నందు ఆధ్వర్యంలో ఎఫ్‌సిఎన్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభివృద్ధిలో మరియు పార్టీ బలోపేతంలో లింగరం సురేష్ గౌడ్ పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే లింగరం సురేష్ గౌడ్‌కు యువతలో మంచి ఆదరణ ఉందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల జ్ఞానేశ్వర్, రాఘవేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**యాలాల్ జూన్ 27 ప్రజా జ్యోతి :** నేడు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని యాలాల్ మండల వైద్యాధికారి రూబియనాజ్ మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్ర ప్రకాష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలో 44064 జనాభాకు గాను 0 - 5 సంవత్సరాల లోపు పిల్లలు 4070 ఉన్నారన్నారు. ఇందుకుగాను మండల లెవెల్ లో 27 పోలియో బూత్ లను ఏర్పాటు చేశామని, ఒక్కో పోలియో బూత్‌లో 200 - 250 మంది పిల్లలు ఉంటారని, నలుగురు వ్యాక్సినేటర్స్ ఉంటారని, మొత్తం 27 పోలియో బూత్‌లకు గాను 108 మంది వ్యాక్సినేటర్స్ డ్యూటీలో ఉంటారని తెలిపారు. అలాగే 2 రూట్స్‌కు 2 వెహికల్స్ ఉంటాయని, ఈ వెహికల్స్ ద్వారా 27 పోలియో బూత్‌లకు ఉదయం 6 గంటల వరకే వ్యాక్సిన్ సప్లై చేయడం జరుగుతుందని, అలాగే 1మొబైల్ వెహికల్ కూడా అందుబాటులో ఉంటుందని, ఈ వెహికల్ ద్వారా ఇటుక బట్టిల దగ్గర నివసించే కార్మికుల పిల్లలకు, మరియు వలసకార్మికుల పిల్లలకు, (స్లం) ఒశ్రీబఎ ఏరియాలలో నివసించే వారి పిల్లలకు, హైరిస్క్ ప్రాంతాలలో నివసించే వారి పిల్లలకు మొబైల్ వెహికల్ ద్వారా 5 ఏండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 0 - 5 సంవత్సరాల పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. రెండవ రోజు, మూడవరోజు వ్యాక్సినేటర్స్ ఇల్లిల్లూ తిరుగుతూ పోలియో చుక్కలు ఎవరైతే వేసుకోలేదో వారికి వేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పిల్లల తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాలు, అంగన్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు మరియు లోకల్ లీడర్స్ సహకరించగలరని కోరుతున్నామన్నారు.

## ఇంటింటి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలి







**- కలెక్టర్ దీపక్ తివారీ**

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లి వార్డులో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఇంటికి తిరిగి అందించాలని, 18 సంవత్సరాలు నిండిన అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. సర్వేలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత బిఎల్ఓలదేనని, ఫారాల్లోని వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమ వివరాలను సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కొత్తగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద అందిస్తున్న వంటకాల నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బోధన విధానం, హాజరు శాతాన్ని కూడా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుంటూరు, జిల్లా రెవెన్యూ అధికారి స్వర్ణలత, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ డివిజన్‌లో రూ.1.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఉప్పల్, జూన్ 27,(ప్రజాజ్యోతి) :** రామంతాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో మొత్తం రూ.1.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా చేపట్టనున్న పనులు :** - ఇందిరానగర్లో రూ.80 లక్షల వ్యయంతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం. - భారత్ నగర్లో రూ.20 లక్షల వ్యయంతో షెడ్ నిర్మాణం. - భవానీ నగర్లో రూ.14 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతులను మెరుగు పరుస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. డ్రైనేజీ, కమ్యూనిటీ సౌకర్యాలు,ఆరోగ్యానికి తోడ్పడే ఓపెన్ జిమ్ వంటి సదుపాయాల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు,బి ఆర్ యస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బిఆర్‌యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పవిత్రతను కాపాడాలి

**- కొత్తూరు మున్సిపల్ బిఎల్ఎ (సర్)ఇన్చార్జులు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ**
**- పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో బోగస్ ఓట్ల నమోదు వంటి అంశాలపై చర్చ**





**కొత్తూర్ జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే మూలస్థంభమని,అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు ఉండేలా చూడడం ప్రతీ పౌరుడి బాధ్యత అని కొత్తూరు మున్సిపల్ బిఎల్ఎ ఇన్చార్జులు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ అన్నారు. శనివారం కొత్తూరు మున్సిపల్ శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 9,10 బూత్లలో పర్యటించి ఇంటింటికి ఎస్ఆర్ఐ సర్వేను బీఎల్ వో లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన కొత్తూరు మున్సిపల్ బిఎల్ఎ (సర్)ఇన్చార్జులు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ కావాలి కృష్ణను నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, బోగస్ ఓట్ల నమోదు వంటి అంశాలపై పాత మున్సిపల్ కార్యాలయంలో చర్చించారు.ఓటర్ల జాబితా సవరణలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బీఎల్వో లు ఇంటింటికి వచ్చి ఓటు హక్కు పై దరఖాస్తులు అందజేస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరి చేసుకోవాలన్నారు. అప్రమత్తంగా లేకపోతే ఓట్లు గల్లత్తయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జనార్ధన్ చారి,మాజీ సర్పంచ్ జగన్,కాంగ్రెస్ నాయకులు కర్రోళ్ల సురేందర్, చిలకమర్రి నరసింహ,వన్నాడ శివశంకర్ గౌడ్,భరత్ గౌడ్ పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,శివ, చింత సాయి తేజేశ్వర్,అంజి నాయక్,కొండారెడ్డి సుమన్, నరసింహ గౌడ్,హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ బాబా నగర్ "సర్ "కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటర్ల జాబితాలో పేర్లు ఉండేలా అధికారులు పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి**



**ఉప్పల్, జూన్ 27,(ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్ ) కార్యక్రమం ను బాబా నగర్, నాచారం డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ)లు బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ )ల తో సమావేశమై కార్యక్రమం పారదర్శకంగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు నిజమైన అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓటర్లందరికీ అవసరమైన సర్ ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా నింపి సమయానికి సమర్పించేలా అవగాహన కల్పించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలాఅధికారులు పార్టీ ప్రతినిధులు సమన్వయం తో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతం గా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**- ఉప్పల్ డివిజన్‌లోని లక్ష్మీనారాయణ కాలనీలో 90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు**



**ఉప్పల్,జూన్ 27, (ప్రజాజ్యోతి) :** మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీలవాసులు రోడ్డు సమస్యలను వివరించారు, దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. శనివారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు, ఈ కార్యక్రమం లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షుడు లూకాస్, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మురళి రెడ్డి, నాగరాజు, సుధాకర్, హరి, అశోక్ గౌడ్, నిరంజన్, నాగేశ్వరరావు, రవి వర్మ, దుర్గాప్రసాద్, రామారావు, వల్లూరి శీను, అచ్చిరెడ్డి, పెద్ద ప్రసాద్, చిన్న ప్రసాద్, మధుబాబు, పరమేష్, మీసాల రాములు, బ్రహ్మాచారి, బిక్షపతి, నరసింహ చారి, శ్రీహరి చారి, పాండు రంగాచారి, రాజు, కృష్ణ, మోహన్ బాబు, నాగేష్, ఇస్మాయిల్, ఖాదర్ వల్లి, మదర్, భాస్కర్ దాస్, వేణు, వెంకటేష్, సిహెచ్ కుమార్, నాగేశ్వరరావు, సి సి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సందీప్, భాస్కర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## 10 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

**- నోటరీ ప్లాట్ల పేరుతో అక్రమ విక్రయాల ఆరోపణలు**
**- భారీ పోలీసు బందోబస్తులో హైడ్రా చర్యలు**
**- కూల్చివేతల అనంతరం భూమికి కంచె ఏర్పాటు**
**- ప్రభుత్వ భూముల ఆక్రమణపై కఠిన హెచ్చరిక**






**బోయిన్ పల్లి,జూన్ 27 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హస్మత్‌పేట్ సర్వే నంబర్--1 చత్రిగడ్డ ప్రాంతంలో ప్రభుత్వ పురావస్తు శాఖకు చెందిన భూమిపై నిర్మించిన అక్రమ కట్టడాలపై హైడ్రా అధికారులు శనివారం భారీ ఎత్తున కూల్చివేత చర్యలు చేపట్టారు.కొంతకాలంగా ఈ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య స్థానిక పోలీసుల సహకారంతో జేసీబీలను వినియోగించి అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు.సుమారు 10 ఎకరాలకు పైగా విస్తీర్ణం ఉన్న ఈ ప్రభుత్వ భూమిని అక్రమార్కులు కబ్జా చేసి, నోటరీ ప్లాట్ల పేరుతో విక్రయాలు జరిపినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రత కల్పించారు.అక్రమ నిర్మాణాల తొలగింపు పూర్తయిన అనంతరం భూమికి కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని హైడ్రా అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తులను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అలీ లాడ్జ్‌లో బీబీకా ఆలంకు ధట్టి సమర్పణ



**హైదరాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి) :** ఆసఫ్ జాహీ రాజవంశానికి చెందిన 9వ నిజాంగా గుర్తింపు పొందిన నవాబ్ రౌనక్ యార్ ఖాన్ మొహర్రం సందర్భంగా చారిత్రాత్మక అలీ లాడ్జ్‌లో బీబీ కా ఆలంకు సంప్రదాయ ధట్టి సమర్పించారు. అలీ లాడ్జ్ యజమాని నవాబ్ సయ్యద్ ఆబిద్ హుస్సేన్ ఆహ్వానంతో ఆశూరా ఊరేగింపులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రౌనక్ యార్ ఖాన్ అజాఖానా జహ్రాలో కూడా నజరానా సమర్పించారు. ఈ సందర్భంగా సిరాజ్-ఉన్-నిస్సా బేగం మాట్లాడుతూ ఆసఫ్ జాహీ రాజవంశ ప్రతినిధిగా రౌనక్ యార్ ఖాన్‌ను స్వాగతించడం ఆనందంగా ఉందన్నారు. రౌనక్ యార్ ఖాన్ హజ్రత్ ఇమామ్ హుస్సేన్(అ.స.), కర్బలా అమరవీరుల త్యాగాలకు నివాళులర్పించారు. మొహర్రం ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం, మైనారిటీల శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎమ్మెల్యే జనాబ్ జుల్ఫేకర్ అలీలకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అల్కా మనోజ్, మీర్ ఫిరాసత్ అలీ, శ్రీ రామనమూర్తితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వివిధ ఒలింపియాడ్‌లలో ప్రతిభ కనబర్చిన అల్ఫోర్స్ విద్యార్థులు

కొత్తపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి )
స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు వివిధ ఒలింపియాడ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి ప్రశంసాపత్రాలు, పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ




అంశాలపై విస్తృతమైన అవగాహన ఉండాలని, చిన్నప్పటి నుంచే పోటీ పరీక్షల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సాధన చేయడం ద్వారా పోటీ పరీక్షల్లో విజయాలు సాధించవచ్చని తెలిపారు.
జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో ఎస్.పీ. కృష్ణచైతన్య, ఈ. లిఖిత్ కుమార్ ప్రశంసాపత్రాలు అందుకోగా, రీజనింగ్ ఒలింపియాడ్‌లో రోహిత్ చంద్ర, ఈ. లిఖిత్ కుమార్ ప్రతిభ కనబరిచారు. అలాగే సైన్స్ ఒలింపియాడ్‌లో పి. గౌరీ, ఏ. రిషిత్ చంద్ర, ఎన్. వినాయక్, ఎన్. సహాస్ విజయ్ ప్రశంసాపత్రాలు, పతకాలు అందుకున్నారు.
విజేతలకు పుష్పగుచ్ఛాలు, పతకాలు అందజేసి అభినందించిన డాక్టర్ నరేందర్ రెడ్డి, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రక్షాళన ప్రక్రియ పరిశీలన



ఇల్లంతకుంట మండలం వెల్జి పూర్ గ్రామంలో బూతు నెంబర్ 295 బి ఎల్ ఓ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రక్షాళన SIR ప్రక్రియను బిజెపి సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్ బృందం పరిశీలించింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో భాగంగా దరఖాస్తు ఫారాలను క్షుణంగా పరిశీలించాలి ఎలాంటి తప్పులు లేకుండా సరైన వివరాలతో నివేదికలను పూర్తి చేయాలి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చదివించాలి

ఇల్లంతకుంట జూన్ 27 (ప్రజజ్యోతి)
గ్రామంలోని ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు ఈ సందర్భంగా సర్పంచ్ చొప్పరి బూమయ్య మాట్లాడుగ్రామం లోని ప్రతి తల్లి తండ్రి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రైవేట్ పాఠశాలకు పంపించరాదని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనార్దన్ అలేఖ్య లలిత అజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శని త్రయోదశి సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామివారినిదర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనీ త్రయోదశి సందర్భంగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ఆలయానికి విచ్చేసి శ్రీ భీమేశ్వర



స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో, స్వస్తివాచనంతో ఘన స్వాగతం పలికారు.
శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని నవగ్రహ మండపంలో శనీశ్వర స్వామివారికి నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం నల్ల వస్త్రం సమర్పించి, నవధాన్యాలతో ప్రత్యేక పూజలు చేసి శని దోష నివారణ కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి రమాదేవి , సహాయ కార్యనిర్వహణాధికారులు (ఏఈఓలు) జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## స్మోకింగ్ జోన్లపై పోలీసుల దాడులు.. పలువురిపై కోప్టా చట్టం కింద కేసులు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 27 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నియంత్రణకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్‌ఐతో కలిసి శుక్రవారం పట్టణంలోని స్మోకింగ్ జోన్లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న పలువురిపై కోప్టా (COTPA) చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. అలాగే పొగాకు ఉత్పత్తుల విక్రయానికి సంబంధించిన నిబంధనలను పాటించాలని దుకాణాల యజమానులకు పోలీసులు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం పొగాకు నియంత్రణ చట్టాలను కచ్చితంగా అమలు చేస్తామని, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి టౌన్ పోలీసు సిబ్బందితో పాటు పెద్దపల్లి రూరల్ ఎస్‌ఐ పాల్గొన్నారు.



## కాళేశ్వరం నీటితో ఎల్ఎండీని నింపాలి

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ కార్పొరేషన్,జూన్ 27 (ప్రజాజ్యోతి )
కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని ఎత్తిపోసి ఎల్ఎండీ (లోయర్ మానేరు డ్యామ్) జలాశయాన్ని వెంటనే నింపాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలను ఆదుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆయన పేర్కొన్నారు.
శనివారం ఎల్ఎండీ జలాశయంలో నీటి మట్టం అడుగంటిపోవడాన్ని నిరసిస్తూ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగుల కమలాకర్, పార్టీ నాయకులతో కలిసి అడుగంటిన జలాశయంలో ఆటలు ఆడి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ చరిత్రలో జూలై నెలలో ఎల్ఎండీ నీటి నిల్వలు డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి అని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.మేడిగడ్డ



బ్యారేజ్‌కు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రతిరోజూ వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోందని, ఆ నీటిని నిల్వ చేసి మేడిగడ్డ నుంచి కన్నెపల్లి, సుందిళ్ల, అన్నారం, ఎల్లంపల్లి ద్వారా మిడ్ మానేరు, ఎల్ఎండీ జలాశయాలకు తరలించవచ్చని సూచించారు.అలాగే మిడ్ మానేరు నుంచి ఆచంపల్లి తూము ద్వారా నీటిని విడుదల చేసి కొత్తపల్లి మండలంలోని బావుపేట, ఎలగందుల, నాగులమల్యాల, బద్దిపల్లి, కమాన్‌పూర్, శ్రీరాములపల్లి, కాజీపూర్ గ్రామాల చెరువులను నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం ఎల్ఎండీలో కేవలం ఐదున్నర టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉందని, అందులో మూడు టీఎంసీలు డెడ్ స్టోరేజ్‌గా ఉండటంతో మిగిలిన నీటితో కరీంనగర్ ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీర్చడం కష్టమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే కరీంనగర్ నగర ప్రజలతో పాటు ఎల్ఎండీపై ఆధారపడి వ్యవసాయం చేసే మానకొండూరు, హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి



ఏటా ప్రాజెక్టులను నింపి చెరువులకు నీటిని విడుదల చేశామని, ఎల్ఎండీలో ఎప్పుడూ 10.30 టీఎంసీల నీటి నిల్వ ఉండేలా ప్రభుత్వం జీవో జారీ చేసిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కన్నెపల్లి మోటార్లను ఆన్ చేసి మిడ్ మానేరు, ఎల్ఎండీ జలాశయాలను నింపాలని, ప్రజలకు నీరు అందించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు నమోదు

- : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ...అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్-27 ప్రజా జ్యోతి;
మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారాన్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నివేదికలు, పంచనామా, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధికారులు మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 11 మందిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) FIR No: 137 తేదీ : 25/06/2026 ,సెక్షన్లు 318(4),316(4),316(5),338,61(2) కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రాథమిక విచారణలో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొనుగోలు రికార్డుల్లో అక్రమ నమోదులు చేయడం, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించడం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ప్రమేయంతో కుట్రపూరితంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు, దర్యాప్తులో మరెవరి ప్రమేయం వెలుగులోకి వచ్చినా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీల్లో మూడు లారీల్లో తరలిస్తున్న 2,213 బస్తాల (885.20 క్వింటాళ్లు) ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎనిమిది నకిలీ ట్రక్ చిట్ల ద్వారా 5,421 బస్తాల (2,168.40 క్వింటాళ్లు) ధాన్యాన్ని కొనుగోలు రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పేర్కొన్నారు. రైతుల శ్రమను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకతను పాటించేలా అన్ని కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన చర్యలు కూడా



తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

## వర్షాల కోసం ఎదురుచూపులు

### ప్రత్యామ్నాయమే పంటలే శరణ్యం
### మార్కెట్ చైర్మన్ కోత్తూరి మహేష్

చొప్పదండి, జూన్ 27(ప్రజా జ్యోతి):
నైరుతి రుతుపవనాలు ఆలస్యం కావడంతో పాటు ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్ సూచించారు.శనివారం ఆయన మాట్లాడుతూ,వారం రోజులు ఆలస్యంగా ఈనెల 6న రాష్ట్రాన్ని తాకిన రుతుపవనాలు సరిహద్దు దాటి చురుకుగా ముందుకు కదలకపోవడంతోపొలాలు ఎండిపోతున్నాయన్నారు.మృగశిర కార్తె ప్రవేశించి పదిరోజులు గడిచినా వర్షాలు కురవక 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,ఇది రోహిణి కార్తె ఎండలను తలపిస్తోందన్నారు.ఈసారి ఎల్ నినో ప్రభావం బలంగా ఉండటంతో చొప్పదండి మండలంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే అవకాశం ఉందన్నారు.ప్రతి వర్షాకాలం జిల్లాలో వేల ఎకరాల్లో వరి, వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని, ఈసారి కరువు సంకేతాలతో పంటల ప్రణాళిక మార్చాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చొప్పదండి మండల




రైతన్నలు ఈసారి వరి స్థానంలో కంది, పెసర, మినుములు, సజ్జలు, రాగులు, నువ్వులు, జొన్నలు, వంటి చిరుధాన్యాలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా సూచిస్తున్నామన్నారు . మొక్కజొన్నతో తయారయ్యే ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తామని చెప్పారు.
రైతులను చైతన్యవంతం చేసేందుకు గ్రామాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలను అందుబాటులోఉంచుతామన్నారు.వాతావరణ అంచనాలను ఎప్పటికప్పుడు వివరిస్తామన్నారు.యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీఏసీఎస్‌లలో యూరియా అమ్మకాలు జరుపుతామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ కేంద్ర, రాష్ట్ర పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

## జూలై 3 నాటికి ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

- ..గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు బీఎల్‌వోలకు సహకరించాలి
- ..ప్రతి ఓటరికి రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వాలి.. ఒకటి రసీదుగా తిరిగి అందజేయాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూన్-27 ప్రజా జ్యోతి;
ఓటరు నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జులై 3వ తేదీలోపు ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దపల్లి పట్టణంలోని 4 వ వార్డు ప్రగతి



నగర్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న ఫారాల పంపిణీ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. జులై 3 నాటికి ఫారాల పంపిణీ ప్రక్రియను పూర్తిస్థాయిలో ముగించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో బీఎల్‌వోలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు పూర్తి సహకారం అందిస్తూ ఫారాల పంపిణీని వేగవంతం చేయాలని తెలిపారు.ప్రతి ఓటరికి రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, ఒక ఫారాన్ని ఓటరు వివరాలతో నింపించి స్వీకరించగా, మరో ఫారంపై స్వీకరణ ధృవీకరణ చేసి రసీదుగా ఓటరికి తిరిగి అందజేయాలని సూచించారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఇంటికి చేరుకొని ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించేలా అధికారులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ ప్లాట్‌లను శుభ్రంగా ఉంచుకోవాలి

### : మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి;
పట్టణంలోని ఓపెన్ ప్లాట్‌ల యజమానులు తమ స్థలాలను చెట్లు, ముళ్లపొదలు లేకుండా



పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సూచించారు. గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు చేపట్టిన నెల రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం 31వ వార్డులో నిర్వహిస్తున్న సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను ఆయన పరిశీలించారు.
ఈ సందర్భంగా చైర్మన్‌కు వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్, స్థానిక ప్రజలు శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు.
అనంతరం కౌన్సిలర్ మంథని నర్సింగ్ ముత్యాల పోచమ్మ ఆలయం సమీపంలోని ఓపెన్ ప్లాట్‌లో పందుల సంచారం ఎక్కువగా ఉండటంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే కొన్ని ప్రాంతాల్లో మురికికాలువలు దెబ్బతిని మురుగునీరు రోడ్డుపైకి వస్తోందని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై స్పందించిన చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ ప్లాట్‌లలో వర్షపు నీరు నిల్వ కాకుండా యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాపించి ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్లాట్‌లలో చెత్త వేయrకుండా పరిశుభ్రత పాటించాలని కోరారు.
దెబ్బతిన్న మురికికాలువలను యుద్ధప్రాతిపదికన పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
అనంతరం ముత్యాల పోచమ్మ ఆలయంలో చైర్మన్ నూగిల్ల మల్లయ్యకు ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు శాలువాతో సన్మానం చేశారు.
ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అనూష, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, ఫిట్టర్ మహేష్, ఎలక్ట్రీషియన్ శ్రీకాంత్, ఆర్పీ మంజుల, పారిశుద్ధ్య సిబ్బంది సలిగంటి పోచమ్మ, అవునూరి సదయ్య, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన గొల్లపల్లి బొప్పాపూర్ సర్పంచి ,ఉపసర్పంచ్

ఎల్లారెడ్డిపేట జోన్ 27 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బొప్పాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి గ్రామంలోని పలు అభివృద్ధి



పనులకు కృషి చేయాలని కోరుతూ సర్పంచ్ ఈజీఎస్ ద్వారా 30 లక్షలు గోదాం నిర్మాణానికి చొరసోపాలని విజ్ఞప్తి చేశాడు . రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విన్నవించారు.

## స్వాతంత్ర్యోద్యమ దేశభక్తిని రగిలించిన బంకించంద్రఛటర్జీ

వేములవాడ,జూన్,28:ప్రజాజ్యోతి.
వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ 188వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో బంకించంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారత జాతీయోద్యమానికి ఊపిరిలూది, వందేమాతరం అనే అవర గీతాన్ని అందించిన ప్రముఖ బెంగాలీ నవల రచయిత, కవి మరియు జర్నలిస్ట్ బంకించంద్ర చటర్జీ అని, ఛటర్జీ 1838 జూన్ 27 న పశ్చిమ బెంగాల్ లోని నైహతి సమీపంలో జన్మించారని, సాహితీ సామ్రాట్ గా ప్రసిద్ధి చెందిన ఆయన ఆధునిక బెంగాలీ సాహిత్య వికాసానికి ఎనలేని కృషి చేశారని, కలకత్తా విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటి పట్టభద్రులలో ఒకరైన ఆయన ప్రెసెడెన్సీ కాలేజీ నుండి బి.ఏ. ఆ తర్వాత న్యాయశాస్త్రం పూర్తి చేశారని,



బంకించంద్ర ఛటర్జీ బ్రిటిష్ ప్రభుత్వం లో డిప్యూటీ మేజిస్ట్రేట్ మరియు డిప్యూటీ కలెక్టర్ గా సుమారు మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారని,1875 నవంబర్ 7న ఆయన సంస్కృత, బెంగాలీ భాషల మిశ్రమంతో వందేమాతరం గేయాన్ని రచించారని, ఇది భారత స్వాతంత్ర్యోద్యమంలో మరియు జాతీయ గేయం గా దేశానికి అపారమైన స్ఫూర్తినిచ్చిందని,' ఆనందమఠం 'నవల భారతీయ సాహిత్య చరిత్రలో ఒక మైలురాయి అని, బెంగాలీ సాహిత్య పునరుజ్జీవనం కోసం 1872 లో ' బంగదర్శన్ ' అనే సాహిత్య పత్రికను స్థాపించారని, ఆయన బెంగాలీ లో సాహిత్య చక్రవర్తి ( సాహిత్య సామ్రాట్) అని పిలువబడతారని, సరికొత్త సాహిత్య ఒరవడిని సృష్టించి, ప్రజలలో దేశభక్తిని రగిలించిన బంకించంద్ర ఛటర్జీ 1894 ఏప్రిల్ 8న కలకత్తా లో కన్నుమూశారని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 27( ప్రజాజ్యోతి )
ప్రజల పక్షాన నిరంతరం పోరాడేకమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని, సమస్యలపై సంఘటితంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శనివారం గుంటూరుపల్లిలో సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమ సమాజ స్థాపన, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం సీపీఐ వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా ప్రజల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని, నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తోందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో జాప్యం చేస్తోందని



ఆరోపించారు.ప్రజా సంక్షేమానికి విరుద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీ

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ మహేష్

ధర్మారం,జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం కమ్మరిఖాన్‌పేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార మంజూరైన చెక్కులను శనివారం లబ్ధిదారులకు అందజేశారు.తెలంగాణ



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ చేతుల మీదుగా ముత్తునూరి లక్ష్మీకి రూ.60 వేలు, పులిపాక స్రవంతికి రూ.60 వేలు చొప్పున మొత్తం రూ.1.20 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇట్నేని మహేందర్,సీనియర్ నాయకుడు బెక్కెం అంజయ్య,వార్డు సభ్యుడు ముత్తునూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా యంత్రాంగం



**చింతకాని జూన్ 27ప్రజాజ్యోతి** :ఈ నెల 30వ తేదీన మత్కేపల్లి ఎక్స్ రోడ్,లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ మరియు రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించింది.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, రైతు అగ్రి షో స్టాల్స్,రైతు ఆశీర్వాద స్టాల్స్, పార్కింగ్ ప్రాంతాలు, వాహనాల రాకపోకల మార్గాలు,తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం,భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్(సీపీ),ఇతర ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సభా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, సభను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సీపీ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు

**చింతకాని జూన్ 27 ప్రజాజజ్యోతి** :చింతకాని గ్రామానికి చెందిన ముప్పారపు ఉమా,రాంబాబు దంపతుల కల నెరవేరింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నూతన ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసి రిబ్బన్ కత్తిరించడం జరిగింది.పేదవాడి కష్టం గుర్తించి ఇంటి కలను నిజం చేసిన రేవంత్ రెడ్డి మరియు మల్లు భట్టి విక్రమార్క కు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,ఉప సర్పంచ్ కోలా ఉమారాణి గ్రామ వార్డు మెంబెర్స్ కిలారు బాబురావు,వేముల ఆకాష్ కాంగ్రెస్,పార్టీ నాయకులు కోలా నాగేశ్వరావు, చింతల సైదులు, మోహన్ రావు,షేక్. శంషాద్దీన్ గడ్డం వెంకటేశ్వర్లు,పొనుగోటి చిన్న రత్నాకర్



పొనుగోటి ప్రసాద్ మాజీ ఎంపీటీసీ మేకనాబోయిన రాంబాబు తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా గుడి వార్షికోత్సవం

● ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి)**
పట్టణ శివారు లోని శ్రీ సాయిబాబా గుడి 16వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి,అభివృద్ధి చెందాలని, ఇంత ఘనంగా వార్షికోత్సవం జరుపుకోవడం సంతోషమని





అన్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆమె ప్రారంభించినారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలతను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,భక్తులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అరుణను పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి)**
పట్టణంలోని ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ నాయకులు సందీప్ గౌడ్ వారి మాతృమూర్తి అరుణకు కాలికి గాయం అవగా, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె మెడికల్ ప్రొఫైల్ చూసి, మందులు ఎలా వాడుతున్నారు అని తెలుసుకొని,పలు సూచనలు, సలహాలు అందజేశారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం జమలయ్య అనారోగ్యంగా ఉండటంతో ఆయనను కూడా పరామర్శించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె




చెన్నారావు,పట్టణ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీ నందు వైద్యులను భర్తీ చేయండి

● చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం
అందించిన ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు

**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి)**
సింగరేణిలో 12వ ఏరియా కొత్తగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియా దాదాపుగా 120 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ప్రతి రోజు ఇక్కడి నుండి జరుగుతుంది. ఇక్కడ ఉన్న అధికారులు వారి కుటుంబాలు, కార్మికులు వారి కుటుంబాలు, డిపెండెంట్ కార్మికులు, అంతా కలిపి దాదాపుగా 5000 మంది ఉంటారు. ఇక్కడ ఉన్న డిస్పెన్సరీ నందు వైద్యుల కొరత చాలా ఉంది,ఇక్కడి ఐ ఇ డి నామ్స్ ప్రకారం ఇద్దరు మెయిల్ డాక్టర్లు, ఒక ఫిమేల్ డాక్టర్ అందుబాటులో ఉండాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరె డాక్టర్ ఉన్నారు. ఇక్కడికి వచ్చే పేషెంట్లు, అధికారులు, కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటు న్నారు. కావున వెంటనే ఇక్కడి ఐ ఇ డి నామ్స్ ప్రకారం పర్మినెంట్ వైద్యులను ఏర్పాటు చేయవలసిందిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ కు,సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు నరసింహారెడ్డి,



త్యాగరాజన్ ద్వారా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వినతి పత్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు ఇద్దరు మేల్, ఒక ఫిమేల్, శనిటైజషన్ వ్యక్తులు ఇద్దరు (రెండవ షిఫ్ట్,నైట్ షిఫ్ట్), ఫార్మసిస్ట్ ఒకరు, కొరత ఎక్కువగా ఉన్నది. దీనిపై సానుకూలంగా స్పందిస్తూ వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జె వి ఆర్ పిట్ సెక్రటరీ సీతారామ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరదలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలి

● ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి ● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
● వరదల సన్నద్ధతతో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయి ● జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27,(ప్రజా జ్యోతి)** గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ వరదల సన్నద్ధతలో భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ఏడాది నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో వరదల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించి, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసి, క్విక్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం







అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, వైద్యశాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా, వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. గిరిజన రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, ఎరువులు, ముఖ్యంగా యూరియా వినియోగంపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కరాల ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి భద్రాచలం--కూనవరం రహదారిపై చేపడుతున్న కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. మూడు సంవత్సరాలుగా పనులు పూర్తికాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో గోదావరి వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తును పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి



చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరదలకు ముందు, వరదల సమయంలో, అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధతతో ఉండాలని, వర్షపాతం, వరద పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో బూర్గంపాడు, అశ్వాపురం ప్రాంతాలు అధికంగా ప్రభావితమవుతాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సన్నద్ధతలో పరిశ్రమల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం ఖ్యాతిని చాటిన గుంపెన కొత్తూరు అన్నాచెల్లెళ్లు

● హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర షూటింగ్ పోటీల్లో ప్రతిభ
● ఐమన్ ముస్కాన్ పఠాన్‌కు స్వర్ణ పతకం ● రేయాన్ పఠాన్‌తో కలిసి జాతీయ స్థాయి పోటీలకు అర్హత


**అన్నపురెడ్డిపల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి):**
అన్నపురెడ్డిపల్లి మండలంలోని గుంపెన కొత్తూరు గ్రామానికి చెందిన అన్నాచెల్లెళ్లు రేయాన్ పఠాన్, ఐమన్ ముస్కాన్ పఠాన్ హైదరాబాద్‌లో జూన్ 20 నుంచి 28 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు.తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ తరపున పోటీల్లో పాల్గొన్న ఐమన్ ముస్కాన్ పఠాన్ 50 మీటర్ల ఓపెన్ సైట్ రైఫిల్ ప్రోన్ జూనియర్ మహిళల విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్హత మార్కులు సాధించి దక్షిణ భారత స్థాయి, అఖిల భారత జి.వి. మావళంకర్ షూటింగ్ పోటీలకు అర్హత సాధించింది. ప్రస్తుతం ఆమె దామరచర్లలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది.అదే పోటీల్లో ఆమె అన్న రేయాన్ పఠాన్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ జూనియర్ పురుషుల విభాగంలో అర్హత మార్కులు సాధించి దక్షిణ భారత స్థాయి, అఖిల భారత జి.వి. మావళంకర్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఆయన మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు విభాగంలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.ఈ సందర్భంగా ఐమన్ ముస్కాన్ పఠాన్ మాట్లాడుతూ సరైన సదుపాయాలు లేకపోయినా తండ్రి, శిక్షకుడు అబ్దుల్ నబీ అందించిన ప్రోత్సాహం, క్రమశిక్షణతో చేసిన సాధనే ఈ విజయాలకు కారణమని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 మీటర్లు, 300 మీటర్ల ఆధునిక షూటింగ్ సాధన కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి మరెందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మరిన్ని పతకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విజయాల సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ ఆదినారాయణ, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహారెడ్డికి ఐమన్ ముస్కాన్ పఠాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన








ప్రోత్సాహం మరింత ఉత్సాహాన్ని కలిగించిందన్నారు.పిల్లల విజయాలపై వారి తండ్రి రహీమ్ పఠాన్ హర్షం వ్యక్తం చేశారు. షూటింగ్ క్రీడను కెరీర్‌గా ఎంచుకున్న తమ పిల్లలు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం ఎంతో గర్వకారణమని, రాబోయే దక్షిణ భారత, అఖిల భారత స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లా, రాష్ట్రం, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే పిల్లల ప్రతిభను గుర్తించి నిరంతరం ప్రోత్సహించిన తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ సంఘీ, సంయుక్త కార్యదర్శి జె. కిరణ్, ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాజ్ కుమార్, కొత్తగూడెం రైఫిల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, శిక్షకుడు అబ్దుల్ నబీ, బోర్డు సభ్యులు అడ్వకేట్ శ్రవణ్, వంశీ, ఎ. కిరణ్, షూటింగ్ శిక్షకుడు సందీప్‌లకు పఠాన్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయాలతో గుంపెన కొత్తూరు గ్రామానికి చెందిన రేయాన్ పఠాన్, ఐమన్ ముస్కాన్ పఠాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గుర్తింపు తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంత యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారు.




## ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ రేవతి

**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి)**
ప్రతి ఒక్కరూ తమ ఓటును పదిల పరుచుకునేందుకు స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆదేశాల మేరకు సర్పంచ్ కాకర్ల రేవతి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ కాలనీలో ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఓటు జాబితాలో తమ పేరు ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ మొదలైందని, ప్రతి ఒక్క



ఇంటికి బూత్ లెవెల్ ఆఫీసర్లు మీ ఇంటికి వస్తారని, అన్యుమరేషన్ అప్లికేషన్ మీకు ఇస్తారని, దానిపై ఫోటో అంటించి, ఖాళీలు మొత్తం పూర్తి చేయాలని, ఏమైనా డౌట్ వస్తే బిఎల్వోలు మీకు పూర్తిగా సహకరిస్తారని, ఓటు మన హక్కు కాబట్టి, ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం విజయవంతం చేసి, మీ ఓటును కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాలనీవాసులు, మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్టు రాపోలు లక్ష్మణ్ మరణం సమాజానికి తీరనిలోటు

### ఆయన ఆశయ సాధన కోసం జర్నలిస్టు ఉద్యమించాలి
### సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి

రఘునాథపల్లి(ప్రజాజ్యోతి): మూడు దశాబ్దాల పాటు కలయమే ఆయుధంగా పనిచేస్తూ వివిధ పత్రికల్లో టీవీలో పనిచేస్తున్న సామాజికవేత్త పాలకుర్తి గ్రామ ముద్దుబిడ్డ రాపోలు లక్ష్మణ్ శనివారం గుండెపోటుతో మృతి చెందిన చాలా బాధాకరమని సీనియర్ జర్నలిస్టు పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియాలో పనిచేస్తున్న లక్ష్మణ్ మృతి చాలా బాధాకర మని అన్నారు. మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరారు. రోజురోజుకు జర్నలిస్టులు వార్తలు కోసం పనిచేస్తూ టెన్షన్లో గుండెపోటుతో మృతి చెందిన చాలా బాధాకరమని ఆయన అన్నారు. లక్ష్మణ్ కు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## బూత్ స్థాయి అధికారులకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

రంగారెడ్డి జూన్ 27(ప్రజా జ్యోతి) ఎల్బీనగర్ మున్సిపల్ జోన్ పరిధిలోని నాగోల్ సర్కిల్11 లోని మనసురాబాద్ లో శనివారం ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు( బి ఎల్ వోలు )





ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, నాగోల్ మున్సిపల్ సర్కిల్ 11 కమిషనర్ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ వికాస్ మహాతో మాట్లాడుతూ బిఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయాలని కొత్త ఓటర్ల నమోదు పేర్ల సవరణ చిరునామా మార్పులు తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు స్వీకరించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్దేశిత గడువులో పూర్తిచేయాలని సేకరించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని బి ఎల్ వో లకు అవగాహన కల్పించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరం అయిన మార్పులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఏఎంసీలు బిఎల్ఓ సూపర్వైజర్లకు ఎనిమరేషన్ ఫారాలను, బిఎల్ఓ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ, ఏఈఆర్ఓ మహేందర్, ఏఎంసి నరసింహులు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌కు ట్రంప్

### ధృవీకరించిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో
### భారత్ -యూఎస్ బంధం బలోపేతం అంటూ కితాబు

వాషింగ్టన్,జూన్27(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించారు. ట్రంప్ భారత్ పర్యటన కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షిస్తానని తెలిపారు. భారత్‌-అమెరికా మధ్య



సంబంధాలు అద్భుతమంటూ కొనియాడారు. అధ్యక్షుడి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ఖరారు చేయడానికి ఈ ఏడాది ముగిసేలోపే తాను భారత్‌కు వెళ్తానని పేర్కొన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ట్రంప్ మొదటి భారత పర్యటన ఇదే కానుంది. అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అని.. ప్రధాని నరేంద్ర మోదీ- ట్రంప్ మధ్య మంచి అనుబంధం ఉందని మార్కో రూబియో తెలిపారు. దౌత్యపరంగా వారి బంధం చాలా ఉపయోగకరమన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో వాణిజ్య ఒప్పందం గురించి మోదీ-ట్రంప్ చర్చించారని రూబియో వెల్లడించారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. ఇంధన సరఫరాను పెంచడానికి భారత్‌-అమెరికా కలిసికట్టుగా పనిచేస్తున్నాయన్నారు. చమురు శుద్ధి చేయగల సామర్థ్యం ఉన్న కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై రూబియో ప్రశంసలు కురిపించారు. తాను ఆయనకు అభిమానినని తెలిపారు. ప్రపంచ వేదికపై భారతదేశ స్థాయిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మోదీ భారత్‌ను ఒక ప్రపంచ శక్తిగా మార్చారని కొనియాడారు. భారత్‌-అమెరికా బంధం ప్రస్తుతం ఎంతో బలంగా ఉందని మార్కో రుబియో పేర్కొన్నారు. వైట్ హౌస్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రుబియో మాట్లాడారు. 'వచ్చే ఏడాది ప్రారంభంలో అధ్యక్షుడు ట్రంప్, భారత్ పర్యటనకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. అదే మా లక్ష్యం' అని చెప్పారు. అలాగే, అమెరికాకు భారత్ అత్యంత సన్నిహిత భాగస్వామి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తోందని వ్యాఖ్యానించారు. లాగే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని కూడా రుబియో తెలిపారు . ఈ ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల భారత్‌-అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్వాడ్ దేశాల నేతల సమావేశం కూడా త్వరలో నిర్వహించాలని అమెరికా ఎదురుచూస్తోందని చెప్పారు.

## మైనార్టీ ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల్లా కొత్వాల్
### రూ.20 కోట్లతో నిర్మించిన మై నార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల –కళాశాల భవనం ప్రారంభం

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 27, (ప్రజా జ్యోతి): మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్ర భుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర మై నార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చై ర్మన్ ఓబైదుల్లా కొత్వాల్ అ న్నారు.ఆదిలాబాద్ పట్టణం లోని







బాలాజీనగర్‌లో రూ.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మైనార్టీ రెసిడెన్షి యల్ పాఠశాల–కళాశాల (బాలికల) భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృ తిక శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శా ఖ మంత్రి అజారుద్దీన్, ప్రభు త్వ సలహాదారు షబ్బీర్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్ శని వారం ప్రారంభించి శిలాఫలకా న్ని ఆవిష్కరించారు. అనంత రం నూతన భవనంలోని తర గతి గదులు, వసతి గదులు, ఇతర మౌలిక సదుపాయా ల ను పరిశీలించిన మంత్రులు, విద్యార్థినులకు అత్యుత్తమ వి ద్యా వాతావరణం కల్పించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ను శా లువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనా న్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదు ల్లా కొత్వాల్ మాట్లాడుతూ మైనార్టీల విద్యాభివృద్ధికి రా ష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందన్నారు. నాణ్య మైన విద్యతో పాటు సురక్షిత వసతి, ఆధునిక మౌలిక వస తులు కల్పించడం ద్వారా గ్రా మీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించే అ వకాశాలు మరింత మెరుగు ప డతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదా రులకు షాదీ ముబారక్ చె క్కులు, మహిళా మైనార్టీ యో జన కింద రూ.50 వేల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ మహి ళా శక్తి పథకం కింద 20 కుట్టు మిషన్ యూనిట్లు, మైనార్టీ ఫై నాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యం లోని "రేవంతన్న సహారా ఫర్ ది మిస్కిన్స్" పథకం కింద మోపెడ్ వాహనాలను అంద జేశారు. ఉత్తమ ప్రతిభ కనబ రిచిన విద్యార్థులు, వారి తల్లి దండ్రులను శాలువాలతో స త్కరించి జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం పీ జి.నగేష్, ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, మున్సిపల్ చైర్ ప ర్సన్ బండారి అనూష, మైనా ర్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కా ర్యదర్శి బి. షఫీఉల్లా, జిల్లా క లెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, టీజీ ఎం ఆర్ ఈ ఐ ఎస్ వైస్ చైర్మ న్ ఫహీం ఖురేషి, ప్రజాప్రతి ని ధులు, అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

### ప్రజా జ్యోతి కథనానికి స్పందన..
## సీఐ శ్రీధర్‌రావు బదిలీపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు
### పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు కృతజ్ఞతలు

ధర్మసాగర్/హనుమకొండ జిల్లా, జూన్ 27 (ప్రజాజ్యోతి): ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రావు బదిలీపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రజా




జ్యోతిలో ప్రచురితమైన వరుస కథనాలు, అలాగే స్థానికంగా వ్యక్తమైన పలు ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ స్పందించి ఇన్‌స్పెక్టర్‌ను అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. భూ వివాదాల వ్యవహారాలు, సెటిల్‌మెంట్ల ఆరోపణలు, విచారణ లేకుండానే కేసులు నమోదు చేస్తున్నారనే విమర్శలు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు స్పందించడం పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ధర్మసాగర్ మండలంలో పోలీసుల పనితీరుపై గత


విచారణ లేకుండానే కేసులా..?
ధర్మసాగర్ సీఐ తీరుపై పెరుగుతున్న ప్రశ్నలు

కొంతకాలంగా ప్రజల్లో అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో, ప్రజా జ్యోతి ప్రచురించిన కథనాలు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాయని స్థానికులు పేర్కొంటున్నారు.

పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తీసుకున్న నిర్ణయం వల్ల బాధితులకు న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోందని, ఇకపై పోలీస్ స్టేషన్‌లో ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నట్లు తెలిపారు. "ప్రజల గోడును ఆలకించి, ఫిర్యాదులపై స్పందించి, తక్షణ నిర్ణయం తీసుకున్న పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు ధర్మసాగర్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేసే పోలీసు వ్యవస్థకు ఈ చర్య నిదర్శనంగా నిలుస్తుంది" అని పలువురు అభిప్రాయపడ్డారు.

## మైనార్టీ విద్యార్థులకు నాణ్య మైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

### రూ.20 కోట్లతో నిర్మించిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠ శాల–కళాశాల నూతన భవ నాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 27, (ప్రజా జ్యోతి) మైనార్టీ విద్యార్థులకు అత్యు న్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు ఆధునిక వస తులు కల్పించి, వారిని అన్ని



రంగాల్లో పోటీతత్వానికి సిద్ధం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎక్సై జ్, పర్యాటక, సాంస్కృతిక శా ఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ లో రూ.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మైనా ర్టీ రెసిడెన్షియల్ పాఠశాల– క ళాశాల (బాలుర) భవనాన్ని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారా వు ప్రారంభించి, శిలాఫలకా న్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన భవనంలోని తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, ఇతర మౌలి క సదుపాయాలను మంత్రు లు పరిశీలించారు. విద్యార్థు లకు నాణ్యమైన విద్యతో పా టు అత్యాధునిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇ స్తోందని తెలిపారు.మైనార్టీ విద్యార్థులు విద్యనే ఆయు ధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్ర భుత్వం కల్పిస్తున్న అవకాశా లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. విద్యా రంగంలో సమాన అవ కాశాలు కల్పించేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని, రా ష్ట్రంలోని మైనార్టీ విద్యాసం స్థలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసా గుతున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వం విద్యారంగ అభి వృద్ధికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన వసతి, ఆధునిక మౌలిక సదుపాయాలు, మె రుగైన బోధనా వాతావరణా న్ని అందిస్తోందని తెలిపారు. ఇలాంటి విద్యాసంస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థు లు ఉన్నత విద్యలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడతాయని అన్నారు. అనం తరం కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటి, ప ర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒ క్కరూ తమ వంతు బాధ్యత గా మొక్కలను నాటి సంరక్షిం చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగే ష్, శాసనసభ్యుడు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష,



జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ప్రజాప్రతి ని ధులు, అధికారులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

## బంజారాహిల్స్ లో ఘనంగ చిడా దహీ ఉత్సవం

శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి): శనివారం బంజారాహిల్స్ లోని పవిత్రమైన హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ లో అటుకులు పెరుగు ప్రసాదాన్ని సమర్పించే సాంప్రదాయ పండుగ అయిన చిడా దహీ ఉత్సవాన్ని హరే కృష్ణ మూవ్ మెంట్ ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ జంట





నగరాల నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని దివ్య ఆశీస్సులు అందుకున్నారు.జేష్ఠ మాసములో శుక్లపక్ష త్రయోదశి నాడు జరుపుకునే చీడ దహీ మోసవం. దీనినే దండ మహోత్సవం అని కూడా పిలుస్తారు. శ్రీ నిత్యానంద ప్రభువు శ్రీల రఘునాథ గోస్వామిల లీలలను స్మరించుకునే ఒక ఆనందకరమైన వార్షిక వేడుక భగవంతుడు తన భక్తులకు పెరుగు అటుకులు అమృతతుల్యమైన ఆహార పదార్థాలతో అద్భుతమైన విందు ఏర్పాటు చేయడం ద్వారా వారి పట్ల తన కరుణను ఏ విధంగా చూపించాడో గుర్తుచేసుకునే సందర్భం ఇది. ఈ వేడుకలు సాయంత్రం శ్రీ శ్రీ నిత్యాయ్ గౌరవంగా వారి దివ్య పల్లకి సేవ మంత్రముగ్ధలను చేసే హరినామ సంకీర్తనలతో ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీశ్రీ మితయ్ గౌరవంగా అభిషేకం జరిగింది. ఈ అభిషేకంలో భగవంతునికి వేదమంత్రాల నడుమ పంచామృతాలు పాలు పెరుగు నెయ్యి తేనె పంచదార పంచగవ్యం ఆవు నుండి లభించే ఐదు పవిత్ర వస్తువులు పండ్ల రసాలు రంగురంగుల పుష్పాలు ప్రత్యేక ఔషధాలు నవరత్నాలు ఇతర పవిత్రమైన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత ప్రత్యేకమైన ప్రవచనం మహా మంగళహారతి జరిగాయి. పల్లకిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. పల్లకి సేవ భక్తుల మధ్యకు రావడం వల్ల ప్రతి ఒక్కరూ భగవంతునికి పుష్పాలను సమర్పించి భాగ్యములపించింది.

## సీషెల్స్ చేరుకున్న ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

స్వాగతంలో కచ్ డ్యాన్స్ కూడా భాగమైంది. మన ప్రవాస భారతీయులు భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతులను కాపాడుకుంటున్న తీరు నిజంగా అభినందనీయం' అని పేర్కొన్నారు. ఇక, పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన పలు ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేశారు. అనంతరం బొటానికల్ గార్డెన్‌కు వెళ్లారు. 194 ఏళ్ల తాబేలును వీక్షించారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం అయ్యారు.



## అర్హుల ఓట్లు తొలంగించకుండా చూసుకోవాలి

రంగారెడ్డి,జూన్ 27 (ప్రజాజ్యోతి): కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ వస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం,ఎస్ఐఆర్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్ రూపంలో పార్టీ సభ్యత్వ నమోదును పెద్దఎత్తున విజయవంతం చేయండిప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తామన్నారు. ఈ గుర్తింపు కార్డుతో కార్యకర్తలు ఎక్కడికెళ్లినా గౌరవం లభిస్తదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి? ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోష్ చూస్తుంటే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిపోయిన భావన కలుగుతోందని.. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయిపోయారని అనిపిస్తోందన్నారు. మహేశ్వరంలో మరోసారి సబితమ్మ గెలుపు తథ్యమని తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలిసేది పక్కా . బ్రహ్మాండంగా బీఆర్ఎస్ గెలిచేది పక్కా.. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగిరేది పక్కా తెలంగాణ నలుదిశలా ఒకే నినాదం మారుమోగుతోంది. అదే కాంగ్రెస్ పోవాలె.. కేసీఆర్ రావాలే. రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలిందన్నారు. కేసీఆర్ కిట్ పోయింది.. కరెంటు కోతల కాలం వచ్చింది.రైతుబంధు పోయింది.. రాహుల్ బంధు వచ్చింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పాతర.. కుంభకోణాల జాతర నడుస్తోంది. సీఎంగా రేవంత్ ఉన్నా.. ప్రజలు కేసీఆర్ తలుచుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణలో ఉద్యమంలో మహేశ్వరం ముద్దుబిడ్డ సిరిపురం యాదయ్య ఓయూ వద్ద రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగాల స్ఫూర్తితోనే.. పదేళ్ల పాలన సాగింది. ప్రజాసంక్షేమం.. ప్రగతిపథం.. రెండు జోడెడ్లలా ముందుకు సాగాయి. ఇవాళ బీఆర్ఎస్ ఓడిపోవడం వల్ల ఎవరు నష్టపోయారో ఆలోచించండి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967